
మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 24 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8

# ఉగ్రదాడి...పిరికిపందల చర్య



- పహల్గామ్ ఘటనపై స్పందించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 23 మనం న్యూస్ ప్రతినిధి :** మ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికిపందెల చర్యగా ఆయన అభివర్ణించారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు

మిగతా 2లో

## ప్రజలందరూ కలసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

- అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ఈదుల ముస్టూరులో సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న అనంతపురం ఎంపీ



**అనంతపురం. ఏప్రిల్ 23 మనం బ్యూరో:** ప్రజలందరూ ఐకమత్యంగా నిలిచి తమ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సత్య సాయి జిల్లా బత్తలపల్లి మండలం, ఈదుల ముస్టూరులో బుధవారం శ్రీ సీతారామ, హనుమ, వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాల సమర్పించారు. తదుపరి

మిగతా 2లో



# అమ్మవారుపల్లికి అంతర్జాతీయ కీర్తి



- కియా కంపెనీ సహకారంతో అభివృద్ధి పనులు
- నీటి ట్యాంకులు,అంగన్వాడి సెంటర్ వితరణ
- 2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు
- ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత

మిగతా 2లో

రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుని,ప్రపంచ పటంలో అమ్మవారుపల్లి పేరు వచ్చిందంటే దానికి కారణం చంద్రబాబునాయుడేనని మంత్రి సవిత తెలిపారు.మండల పరిధిలోని అమ్మవారుపల్లిలో బుధవారం 1 లక్ష 80 వేల లీటర్ల నిల్వ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులు,మోడల్ అంగన్వాడి కేంద్రంకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత,కియా సీఈవో కబ్డాంగ్లి ,లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ పటంలో నిలిపి,అమ్మవారుపల్లి పేరు దేశ విదేశాల్లో వినిపించేలా చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.గత వైసిపి హయంలో దోచుకో,దాచుకో అనే విధంగ పాలన చేసారని,నాడు ఎన్నో పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ నుండి జగన్ ట్యాక్స్ భయపడి పారిపోయాయని,మళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలతో పాటు,రాష్ట్రం అభివృద్ధిలోనడుస్తోందన్నారు.

**పెనుకొండ ఏప్రిల్ 23 మనం న్యూస్ :**



**పార్టీ మనకు ఎంతో ఇచ్చింది..**

# మనం పార్టీ కోసం పని చేయాలి



తెలుగుదేశం పార్టీ మనకు ఎంతో గౌరవాన్ని, ఎన్నో పదవుల్ని ఇచ్చిందని.. మనం కూడా పార్టీకోసం అదే విధంగా పని చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాడర్ కు దిశానిర్దేశ్యం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల టీడీపీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

- సభ్యత్వ కార్డుల పంపిణీలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉన్నాం
- కేఎస్ఎస్ లో కూడా అదే విధంగా పని చేయాలి
- పార్టీ క్యాడర్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా పని చేయాలన్న సునీత

**అనంతపురం, ఏప్రిల్ 23, మనంన్యూస్ :** టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీలో రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని.. ఇది మీ కృషి వలనే సాధ్యమైందన్నారు. 83వేల 5వందల మందికి సభ్యత్వం తీసుకోగా.. వారిలో 75వేల మందికి పైగా సభ్యత్వం కార్డులు రాగా నిన్నటివరకు సుమారు 40వేలకు పైగా కార్డులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అయితే

మిగతా 2లో

## అమాయకులపై కాల్పులు జరపడం హేయమైన చర్య..

- కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న అనంత జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం ఏప్రిల్ 23 మనంన్యూస్ ప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరపడం హేయమైన చర్యయని ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం సాయంత్రం నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.కాశ్మీర్ లోని పహల్గాం లో టూరిస్ట్ లపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అమాయకపు ప్రజలపై ఉగ్రదాడి

మిగతా 2లో



# పార్టీ మనకు ఎంతో ఇచ్చింది.. మనం పార్టీ కోసం పని చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారదుల (కేఎస్ఎస్) నియామకం చేయాల్సి ఉందన్నారు. ఈప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉన్నా.. కొన్ని చోట్ల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 4వేల 2వందల 84 మంది కుటుంబ సాధికార సారథులను నియమించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 3వేల 822మందిని నియమించారన్నారు. మిగిలిన వారిని మరో నాలుగైదు రోజుల్లో నియమించాలన్నారు. మరోవైపు కో- కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల నియామకం కూడా చేయాల్సి ఉందన్నారు. దీనిపై కూడా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులపై కూడా ద్రుష్టి సారించాలని సూచించారు. కొన్ని చోట్ల పార్టీ విషయాల్లో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం మనమంతా కష్టపడి పని చేయాలని.. ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధిష్టానం మనపై ఏ బాధ్యత ఉంచినా.. అది మనం పూర్తి చేయాలన్నారు. మరోవైపు మీ ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకుని.. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. మనం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగాఉండాల్సినఅవసరం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## ప్రజలందరూ కలసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

గ్రామంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ధ్వజ స్తంభం ఏర్పాటు, సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో తాను పాల్గొనడం తన అదృష్టమన్నారు. గ్రామంలో ప్రజలందరూ కలసికట్టుగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అనంతపురం వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఈశ్వర్, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు నరసింహులు , డివిజనల్ రైల్వే కమిటీ సభ్యులు శివప్రసాద్, గ్రామ పెద్దలు సాంబ, హేమంత్, గంటాపురం జగ్గు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవం లో పాల్గొన్న ఎంపీ అంబిక



**అనంతపురం ఏప్రిల్ 23 మనంన్యూస్** : నార్పల మండల పరిధిలోని బి. పప్పూరు గ్రామంలో బుధవారం శ్రీ శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ హాజరయ్యాడు. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలతో కలిసి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేసుకున్నాడు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ భోజనాన్ని వడ్డించాడు. ఇలాగే ప్రజలందరూ ప్రజలందరూ గ్రామంలో కలసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలం నర్సా నాయుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ , రైల్వే కమిటీ మెంబర్ శివప్రసాద్, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు , గురువులు నారాయణస్వామి ఈశ్వరయ్య , సత్యనారాయణ , సరే సుధాకర్ , తిరుపతయ్య , సంజీవరెడ్డి , నరసన్న స్థానిక ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మవారుపల్లికి అంతర్జాతీయ కీర్తి

గొల్లపల్లి రిజర్వాయర్,కియా పరిశ్రమతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందిందని,లక్ష మందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి దొరికిందన్నారు. కియా కార్ల పరిశ్రమ యాజమాన్యం వారు సామాజిక బాధ్యతలో భాగంగా అమ్మవారిపల్లిలో నీటి సమస్య తీర్చడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకులతో పాటు, మోడల్ అంగన్వాడి సెంటర్ నిర్మిస్తున్నారు. సుస్థిర అభివృద్ధిని నడిపించడానికి చుట్టుపక్కల గ్రామాల నివాసితుల జీవన నాణ్యతను మెరు గుపరచడానికి కీయా కంపెనీ సహాయం అందిస్తోందన్నారు. కియా సోషల్ కంట్రిబ్యూషన్స్ కింద, కంపెనీ స్థానిక సమాజాల వివిధ అవసరాలను తీరుస్తుందని ప్రధానంగా పర్యావరణం, ఆరోగ్యం, విద్య మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారిస్తుందని,ప్రజల శ్రేయస్సు మరియు సమాజ సమగ్ర అభివృద్ధికి కీయా కంపెనీ తోడ్పడుతొందని తెలిపారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి సిఎస్ఆర్ నిధుల కింద 2 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు అందిచడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, కీయా యాజమాన్య ప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అమాయకులపై కాల్పులు జరపడం హేయమైన చర్య..

ఎంతో దిగ్భ్రాంతిని కలుగజేసిందన్నారు. మతోన్మాదంతో విహార యాత్రకని వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడం హేయమైన చర్యయని ఆమె అభివర్ణించారు. కాల్పుల్లో మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ మృతుల కుటుంబాలకు జడ్పీ ఛైర్పర్సన్ ప్రఘాడ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో అనంతపురము నగర పాలక సంస్థ మేయరు మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి, పలువురు కార్పొరేటర్లు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి.. పిరికిపందల చర్య

సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్యయని ఆయన పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని క్షమించరాదని, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొందని, బాధితుల దృశ్యాలు తమను ఎంతగానో కలిచి వేస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని ఆయన పేర్కొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వతులతో ర్యాలీ నిర్వహించిన బిజెపి పార్టీ నాయకులు



**గుత్తి రూరల్ ఏప్రిల్ 23 మనం న్యూస్** : గుత్తి పట్టణం లో గాంధీ విగ్రహం వద్ద జమ్ము కాశ్మీర్‌లోని పుల్గాంలో భారత ప్రజ ల మీద జరిగిన ఉగ్రదాడికి నిరసనగా భారతీయ జన తా పార్టీ గుత్తి మరియు మండల కమిటీ మరియు ఆధ్వర్యంలో కొవ్వ తులతో ర్యాలీ నిర్వ హించి అమరులకు నివాళులర్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమము గుత్తి పట్టణ మరియు మండల అధ్యక్షులు బీసీ వెంకప్ప మరి యు పాలమూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి నూరుల్ హసన్ భాష రాష్ట్ర కౌ న్సిల్ సభ్యులు డివి రంగరాజు జి ల్లా ఉపాధ్యక్షుడు బావి గడ్డ ఓబు లయ్య జిల్లా కిసాన్ మోర్చా మా జీ అధ్యక్షులు టీ తిమ్మా రెడ్డి ఓ బిసి మోర్చా మాజీ జిల్లా అధ్య క్షులు కె ఎం విరోసిరావు మాజీ మండల అధ్యక్షులు బి నారాయ ణ రెడ్డి మనకి బాత్ జిల్లా కన్వీన ర్ మాణిక్యం మాజీ పట్టణ అధ్య క్షులు బాలకృష్ణ మాజీ పట్టణ ప్ర ధాన కార్యదర్శి ఆర్ నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి మనోజ్ చేనేత సెల్ మాజీ జిల్లా కన్వీనర్ మనోహర్ మరియు సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి మహిళా మోర్చా నాయకు రాలు కందుల హేమలత పట్టణ ప్రధాన కార్యదర్శి కవిత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# పది పరీక్షల్లో కేజీబీవీ బాలికల ప్రతిభ

**బొమ్మనహాల్ ఏప్రిల్ 23 మనంన్యూస్** : మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పది విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. ఈ మేరకు విద్యార్థులు 2024- 2025 విద్యా సంవత్సరంలో 83% ఉత్తీర్ణత సాధించడం జరిగినదని ఆ పాఠశాల ఎస్ఓ కమలమ్మ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి 2024-25 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల సంఖ్య 40 మంది ఉండగాఅందులో33 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. విద్యార్థులు ఇంత ప్రతిభను కనపరచడానికి విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత, ఉపాధ్యాయుల కృషి, పట్టుదల, ప్రాజెక్టు అధికారి టి. శైలజ, యు. వీరన్న, మల్లికార్జున కృషి పట్టుదల నిత్య పర్యవేక్షణ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారి ప్రోత్సాహంతోనే నేడు ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి ముఖ్య కారణమని, ఎందుకు మేమంతా ఎంతో ఆనందపడుతున్నామని సంతోషాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థుల వివరాలు ఇలా కె. సుజాత 500/600, కె. మాధవి 479/600,, హెచ్. కృష్ణవేణి 448/600. విద్యార్థులు ఎంత పెద్ద ఎత్తున ఉత్తీర్ణులు కావడానికి కృషి చేసినటువంటిఉపాధ్యాయులకు,ప్రాజెక్ట్అధికారానికిఅందరికి కృతజ్ఞతలు తెలిపారు



# వాల్మీకి ప్రతిభా పురస్కారాలు అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

– వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హక్కులప్ప

**అనంతపురం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం 2024 -2025 సంవత్సరంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాల్మీకి/ బోయ సామాజికవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వాల్మీకిప్రతిపురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఆర్.సి. అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఏ. చైతన్యకుమార్, కోశాధికారి జి. పవన్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతిలో 460 మరియు ఆపై న మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు, 500 మరియు ఆపైన మార్కులు సాధించిన ప్రైవేట్ పాఠశాలలో చదివిన వారు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములు 400 మరియు ఆపైన మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల్లో చదివిన వారు,420 మరియు ఆపైన మార్కులు సాధించిన ప్రైవేటు కళాశాలలో చదివిన వారు, అలాగే ఇంటర్మీడియట్ దివ్య సంవత్సరంలో 850 మరియు ఆపైన మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల్లో చదివిన వారు, 900 మరియు ఆపైన మార్కులు సాధించిన ప్రైవేట్ కళాశాలలో చదివిన వారు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈనెల 30వ తేదీ లోపు ఆర్.సి.హక్కులప్ప, జిల్లా అధ్యక్షుడు, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం, డోర్ నెంబర్ 28-787సంగమేశ్వరనగర్అనంతపురం. రామ చిరునామాకుదరఖాస్తుచేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఆన్లైన్ మార్కుల జాబితా, స్టడీ సర్టిఫికెట్, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను మీ ఫోన్‌నెంబర్‌తోసహాతప్పకజతపరచాలి. దరఖాస్తులను గూగుల్ ఫామ్ ద్వారా కూడా పంపవచ్చును మరిన్నివివరాలకు9440774515, 8309090406 లను సంప్రదించాలని వారు తెలియజేశారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వికసించిన విద్యా కుసుమాలు


G.Laya Sree 596/600


P. Vyshnavi 587/600


G.Tejaswini 585/600

**ఓడి చెరువు ఫిబ్రవరి 23, మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలువరించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఓడి చెరువు మండలం లోని వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, రెయిన్బో, విజ్ఞాన్, శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియంపాఠశాలల్లో విద్యా కుసమాలు వికసించాయి. రెయిన్బో ఇంగ్లీష్ మీడియంపాఠశాలలోచదువుతున్న విద్యార్థినీ జి. లయశ్రీ (596) మార్కులతో పాఠశాలలో మొదటి స్థానాన్ని ,పి.వైష్ణవి(587) రెండవ స్థానాన్ని, జి. తేజశ్విని (585) మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు.“43 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు 500 పై మార్కులు సాధించారు విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ జై సింహ రెడ్డి అభినందించారు. వశిష్ట పాఠశాల విద్యార్థి బి గౌతమ్ రెడ్డి 597 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం పొందాడు.రెండవ స్థానంలో ఎస్ నవదీర్ నాయుడు 591 మార్కులు తృతీయ స్థానంజీవర్షిని586సాధించారు.ఇంతటిఘనవిజయాన్నిసాధించిన విద్యార్థులనుకరస్పాండెంట్ పిట్టా శివ శంకర్ రెడ్డి ఉపాధ్యాయలను అభినందించారు.







# రైతు సేవా కేంద్రం సిబ్బందితో అవగాహన సదస్సు



**బెలుగుప్ప ఏప్రిల్ 23 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో మూడు మండలాలకు సంబంధించిన రైతు సేవ కేంద్రం సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఉధ్యాన అధికారి కృష్ణ తేజ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యానా శాఖ వారు 2025-26 ఆర్థిక సంవత్సరం రైతులకు కొత్త తోటల పెంపకం కింద అరటి, బొప్పాయి, చీని, దానిమ్మ, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్, విడిపూల సాగు కింద - హైబ్రిడ్ బంతిపూలు,చామంతి, కనకాంబరం, ఫారం పాండ్స్, కమ్యూనిటీ ఫార్మ్ పాండ్స్, ప్యాక్ హౌస్,రైపెనింగ్ ఛాంబర్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, ఉద్యాన యాంత్రికరణ క్రింద - తైవాన్ స్ప్రేయర్స్, మినీ ట్రాక్టర్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, మ్యాంగో ఫ్రూట్ కవర్స్, ఎస్సీ ఎస్టీ కింద 40-50% రాయితీ అందిస్తున్నామని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు రైతు సేవ కేంద్రం అధికారులను కలిసి ఏప్రిల్ 27 తారీకు లోపు రైతుల పేర్లు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ రాయితీ పొందాలనుకునే రైతులు తప్పనిసరిగా వారు వేసిన ఉద్యాన పంటలను ఈ పంట నమోదులో కచ్చితంగా నమోదు చేయించుకుని ఉండాలి లేదా ఏ పథకానికి అర్హులు కాదని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని కళ్యాణదుర్గం,బెళుగుప్ప, బ్రహ్మసముద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# తొగట వీర క్షత్రియ వంశంలో మెరిసిన ఆణిముత్యం

### శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని గీతామాధురి 579 మార్కులతో ఉత్తీర్ణత



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 23 మనం న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో మాస్టర్ వీవర్ చింత సురేష్,, అనురాధ దంపతుల కుమార్తె గీతా మాధురి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 579 మార్కులు సాధించి ఆణిముత్యంల నిలిచింది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో శ్రీ చైతన్య పాఠశాల లో పదవ తరగతి అభ్యసిస్తూ మండలానికి స్ఫూర్తిదాయకంగా గణనీయమైన మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది. ఫలితాలలో ఫస్ట్ లాంగ్వేజ్ లో వందకు వంద, సెకండ్ లాంగ్వేజ్ లో 94, థర్డ్ లాంగ్వేజ్ లో 90, గణితంలో 95, సైన్స్ లో 100కు 100, సోషల్ లో వందకు వంద ఉత్తీర్ణత సాధించి అబ్బురపరిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ తల్లితండ్రుల ఆశయాలుకనుగుణంగా,తానుపుట్టినప్రాంతానికి పేరు తెచ్చే విధంగా భవిష్యత్తులో మంచి చదువులు చదువుతానని, ప్రజల కోసం పనిచేస్తా నని పేర్కొన్నారు.



# టెన్త్ ఫలితాలలో సోమందేపల్లి మండలంలో 75 శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్‌గా విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి హేమమృత 595



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 23 మనం న్యూస్ :** ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్‌గా విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని హేమామృత 595 మార్కులు సాధించింది. అదేవిధంగా క్రీస్తు జ్యోతి ప్రైవేట్ పాఠశాల విద్యార్థి రోహిత్ గౌడ్589 మార్కులు సాధించాడు. సోమందేపల్లి మండల వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలలో 75% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఆంజనేయులు నాయక్ తెలిపారు. పాఠశాలల వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి. సోమందేపల్లి విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో 35 గాను 34 మంది ఉత్తీర్ణులు కాగా 97% సాధించారు. అదే విధంగా క్రీస్తు జ్యోతి ప్రైవేట్ పాఠశాలలో 45 కాను 39 మంది ఉత్తీర్ణత సాధించి 87% సాధిం చారు. చాలా కురు పాఠశాల లో 75 గాను 49 మంది ఉత్తీర్ణత సాధించి 65 శాతం సాధించారు. జూలకుంట పాఠశాలలో 17 గాను 12 మంది ఉత్తీర్ణత సాధించగా 71 శాతం సాధించారు. సోమందేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 211 గాను 156 మంది ఉత్తీర్ణత సాధించగా 74% సాధించారు. కేజీబీ వి సోమందేపల్లి పాఠశాలలో 38కి గాను 34 మంది ఉత్తీర్ణత పొందగా 89% సాధించారు . మేకలపల్లి పాఠశాలలో 24 కుగాను 16 మంది ఉత్తీర్ణతపొందగా 67% సాధించారు. చల్లా పల్లి పాఠశాలలో 33 కు గాను 22 మంది ఉత్తీర్ణత పొందగా 67% సాధించారు. మండ్లి పాఠశాలలో 28 కు గాను 20 మంది ఉత్తీర్ణత పొందగా 71 శాతం సాధించారు.

# టెన్త్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల టాపర్‌గా బి. అమ్మాజీ



**అగలి,ఏప్రిల్ 23 మనంన్యూస్ :** బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షఫలితాల్లోస్థానిక ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరంలో చదివిన విద్యార్థినిలు స్కూల్ టాపర్లుగా బి.అమ్మాజీ 552/600 మార్కులు సాధించి పాఠశాలటాపర్‌గామొదటిస్థానంలో,సాయిగీత 519/600 మార్కులు సాధించి రెండవస్థానంలో,ఈఆర్‌చందన518/600మార్కులుసాధించి మూడవ స్థానంలో ఫలితాలు సాధించారు.అగలి మోడల్ స్కూల్లో 85 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మండలంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎం జాఫర్ తెలిపారు

# ఎస్ఎస్‌సి పరీక్షల్లో మండల టాపర్లుగా మధూడి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

### - అభినందనలు తెలియజేసిన మండల విద్యాధికారులు

**అగళి. ఏప్రిల్ 23 మనం న్యూస్ :** బుధవారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో అగళి మండలంలోని మధూడి గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన వీరభద్రప్ప కుమార్తె వి.చందన మండల టాపర్ గా నిలిచారు. మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తూ 586 మార్కులు సాధించి తమ స్టూడెంట్ మండల్ టాపర్గా ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు దాసే గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా ఇదే పాఠశాలలో చదివిన ఎస్. నేహా రెడ్డి అనే విద్యార్థిని 581 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచిందని,ఇదే పాఠశాలలో చదువుతున్న కె.విశ్వనాథ్, బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ 569 మార్కులు సాధించి మూడవ స్థానం సాధించాడని ప్రధానోపాధ్యాయులు దాసే గౌడ్‌తో పాటు మండల విద్యాధికారులు శ్రీనివాస్ భాస్కర్,చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మండల ఫస్ట్ సెకండ్ థర్డ్ టాపర్లుగా నిలవడం పట్ల ఆ పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులకు,అభినందనలు తెలియజేశారు.మండల కేంద్రంలోని కేజీబీవీ 35 మందికి 29 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించి 83% ఉత్తీర్ణతతో మండలం మొదటి స్థానం నిలిచారు.అగలి జెడ్ పి హెచ్ ఎస్ లో 39 మంది విద్యార్థులకు గాని 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 54 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్ 85


వి.చందన 586/600


ఎస్. నేహా రెడ్డి 581/600


కె.విశ్వనాథ్ 569/600

మందికి గాను 67 మంది ఉత్తీర్ణత సాధించి 79% ఉత్తీర్ణతతో రెండవ స్థానంలో నిలిచారు. జడ్పీహెచ్ఎస్ మధుడి 60 మందికి గాను 45 మంది ఉత్తీర్ణత సాధించి 75% ఉత్తీర్ణతతో మూడవ స్థానంలో నిలిచారు. జడ్పీహెచ్ఎస్ పి. బ్యాడిగెర 20 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించి 70 శాతం ఉత్తీర్ణతతో నాలుగవ స్థానం లో నిలిచారు. జడ్పీహెచ్ఎస్ ఇరిగేపల్లి 18 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 67% ఉత్తీర్ణతతో ఐదవ స్థానంలో నిలిచారు. ఇనగలూరు జడ్పీహెచ్ఎస్‌లో 56 మందికి గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 63% ఉత్తీర్ణతతో ఆరవ స్థానంలో నిలిచారు. జడ్పీహెచ్ఎస్ ఆర్ జి పల్లి లో 21 మంది విద్యార్థులకు గాను 13 మంది ఉత్తీర్ణత సాధించి 62% ఉత్తీర్ణతతో ఏడవ స్థానంలో నిలిచారు.మండల వ్యాప్తంగా 334మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 236మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఈ సందర్భంగా ఎంఈఓ లు తెలిపారు.

# పర్యాటకుల మృతికి జనసేన సంతాపం

### - మూడు రోజులు సంతాప దినాలు

**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 23 మనంన్యూస్ :** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చి వేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పతాకాన్ని అవనతం చేశారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్ నగర సహాయ కార్యదర్శి మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్ మరియు వీరమహిళ మంజుల నాయకులు శ ప్రసాద్, శ్రీ హరి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన గ్లోబల్ జెన్ విద్యార్థులు



**పెనుకొండ ఏప్రిల్ 23 మనంన్యూస్ :** 2024 -25 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో గ్లోబల్ జెన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మార్కుల ప్రభంజనం సృష్టించారు. అత్యధికంగా ఎం స్ఫూర్తి, బి తనుశ్రీ 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో సాయి ప్రణీత 600 మార్కులు గాను 591 మార్కులు సాధించాడు. మొత్తం 50 మంది విద్యార్థులు తరగతిలో ఉండగా 25 మంది విద్యార్థులకు 500 లకు పైగా మార్కులు సాధించడం గర్వించదగ్గ విషయమని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మరియు మంజువాణి విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీవితంలో అత్యుత్తమ స్థాయికి వెళ్లాలని తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థుల కృషిని మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందించారు. గణితం, విజ్ఞాన శాస్త్రం సబ్జెక్టులలో పదిమంది విద్యార్థులకు 100కు 100 మార్కులు సాధించారు. ఆటో ప్రగతి పాఠశాలలోనూ 600 మార్కులకు గాను 568 మార్కులు డి సాయిలిఖిత ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో తాహిర్ 567 మార్కులు సాధించాడు. పాఠశాల 96% ఉత్తీర్ణత సాధించింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ సీఐగా సోమశేఖర్



**మడకశిర, ఏప్రిల్ 23,మనంన్యూస్:** మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ నూతన శాఖ సోమశేఖర్ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఎన్డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ సీఐగా ప్రసాదరావును నియ మించిన విషయం తెల్సిందే. అయినను అయన దీర్ఘకాల సెలవులో వెళ్ళిపోగా ఆ స్థానంలో విడపనకల్ చెక్ పోస్ట్ లో సీఐగా విధులు నిర్వహిస్తున్న డి. సోమశేఖర్ ను మడకశిర సీఐగా నియమిం చడంతో అయన మడకశిర సీఐగా బాధ్యతలను చేపట్టారు.బుధవారం తన కార్యాలయంలో అయన మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం కర్నాటక సరిహద్దులో ఉన్నందున కర్నాటక మద్యం అక్రమ రవాణాతో పాటు, గ్రామాల్లో అక్రమ అమ్మకాలు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు.కావున మడకశిర నియోజక వర్గం ప్రజలు తమవంతు బాధ్యతగా కర్నాటక మద్యం అక్రమ రవాణా, అమ్మకాలు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా సీఐ సోమశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో బిఎస్సార్ పురపాలకోన్నత పాఠశాల ప్రభంజనం

**ధర్మవరం ఏప్రిల్ 23 మనంన్యూస్ :** పదవ తరగతి ఫలితాలలో పట్టణం లోని బి.ఎస్సార్ మునిసిపల్ పాఠశాల అత్యధిక మార్కులతో జయకేతనం ఎగురవేసింది.పాఠశాలలో 173 మంది విద్యార్థులకు గాను 132 మంది ఉత్తీర్ణతను సాధించారు. 594 మార్కులు సాధించి గుర్రం మనోజ్ కుమార్ మొదటి స్థానంలోను, 590 మార్కులతో ఉక్కిశిల ఓబులేసు ద్వితీయ స్థానం లో నిలిచారు. వారిని, వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, కమిటీ చైర్మన్ జీవరత్నం, ఉపాధ్యాయులు అభినందించారు.



## అపహరణకు గురైన బంగారు మాంగల్య చైను వెండి మెడచైను రికవరీ

– అర్బన్ సీఐ నగేష్ బాబు ట్రైని డిఎస్పీ ఉదయపావనిలు



**మడకశిర, ఏప్రిల్ 23,మనంన్యూస్:** ఇటీవలే కాలంలో అపహారణకు గురైన బంగారు మాంగల్య చైను, వెండి మేడచైను లు రికవరీ చేసినట్లు మడకశిర అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు, ట్రైని డిఎస్పీ కె.ఉదయ పావనిలు తెలిపారు. పట్టణం లోని అర్బన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న, పెనుకొండ డి ఎస్పీ నరసింగరావు వారి ఆదేశాల మేరకు అర్బన్ సీఐ,ట్రైని డిఎస్పీ, తమ పోలీసు సిబ్బందితో కలసి బుధవారం సిరా నుండి కోడికొండచెక్ పోస్ట్ కు వెళ్లే నేషనల్ హైవే రోడ్డు కల్లుమర్రి క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో ఒక స్కూటీ, మరొక డిస్కోవరి రెండు ద్విచక్ర వాహనాల్లో నలుగురు వ్యక్తులు కల్లుమర్రి గ్రామం నుంచి హిందూపురం వైపు వెళుతుండగా పోలీ సులను చూసి వారు తమ ద్విచక్ర వాహనాలను తిరిగి వెనుక వైపు తిప్పుకుని పోవుచుండగా గమనించిన తమతో పాటు పోలీసు సిబ్బంది ఆ నలుగురు వ్యక్తులను చుట్టు ముట్టి పట్టుకోవడం జరిగిందన్నారు. ఆ నలుగురి పట్ల ఆరా తీస్తుండగా వారిలో సత్యప్ప వారి హరీష్ (20),తండ్రి హనుమంతరాయప్ప, తుమకూరు జిల్లా, మధుగిరి తాలూకు,మిడిగేసి మంజురా, బేడతూరు గ్రామం. రమేష్(37) తండ్రి ఆంజనప్ప మడకశిర మం డలం, కల్లుమర్రి గ్రామం. ఎన్. బి. రాఖేష్ బాబు (15),నల్లకమ్మనపల్లి కర్నాటక. అరవింద్ (18), తండ్రి రామాంజప్ప పరిగి మం డలం శ్రీరంగ రాజుపల్లి,పై నలుగురు జల్సాలకు అలవాటుపడి, చెడు వ్యాసనాలకు బానిసలై ఇదేనెల 18న తెల్లవారు జామున సుమారుగా 5 గంటల సమయంలో కల్లుమర్రి గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు తండ్రి వెంకటేశులు, అతని భార్య సుభాషిణి ఇద్దరు కలసి వారి ద్విచక్ర వాహనంలో వారి పొలం వద్ద ఉన్న పశువులు కొట్టం వద్దకు పోవుచుండగా దారి మధ్యలో తమ వాహనాల్లో వెళ్లి వారి వద్దనుంచి బంగారు మంగల్య చైను, వెండి మెడ చైనులను అపహా రించుకుని దానిని రమేష్ ఇంటిలో దాచిపెట్టి ఎవ్వరికి అనుమానం రాకుండా చూసి 23న బుధవారం వాటిని అమ్ముకుని డబ్బులు పంచుకుం దామని నలుగురు తమ వాహనాల్లో హిందూపురం బయలు దేరామని నేరం ఒప్పుకున్నారన్నారు. పట్టుబడ్డ నలుగురిని మడకశిర అర్బన్ పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. 67/2025 యు/ఎస్ 304(2)1/ డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ కేసులో ముద్దాయిలుగా గుర్తించి అరెస్ట్ చేసి దర్యాప్తు చేయనున్నట్లు అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్యాలు, హెడ్ కానిస్టేబుల్ రామిరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్అన్వేష్, హొమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

– రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ఆశయం రైతులకు 30 వ్యవసాయ ట్రాన్స్ ఫార్మార్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓడి చెరువు, ఏప్రిల్ 23,మనం న్యూస్ :** ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కలిసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ సర్వీసులు పెండింగ్లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు చేసేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజకవర్గానికి సుమారు 150 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేశామని గుర్తు చేశారు. ఓడి చెరువు అమడుగురు నల్లమాడ మండలాలకు సంబంధించిన రైతులకు సుమారు 30 ట్రాన్స్ఫార్మర్లను ఈరోజు అందించినట్లు తెలిపారు రైతులు వ్యవసాయ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు భవిష్యత్తులో మన నియోజకవర్గానికి అదనంగా మరో 200 ట్రాన్స్ఫార్మర్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిభాగంలో పంపినట్లు తెలిపారు అవి కూడా త్వరలో మంజరూ అవుతాయని తెలిపారు రైతులకు కావలసిన వ్యవసాయ సర్వీసులు పరికరాలు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కనీసం రైతులకు ప్రభుత్వం నుంచి వ్యవసాయ పరికరాలు విద్యుత్ పరికరాలు కూడా అందించలేకపోయారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అనంతరం రైతులకు 30 ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం వేమారెడ్డి పల్లి, ఏం, కొత్తపల్లి , ఇనగలూరు పంచాయతీలోని లే అవుట్ ఇంటి స్థలాల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీఏ ఓబులేసు ఏఈ చంద్రనాయక్ ,మండల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి శివశంకర్ మాజీ జెడ్పిటిసిలు పిట్టా ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలె నాయక్ ,జయాన్న ,మహబూబ్ బాషా, ఓబుల్ రెడ్డి, నిజం , అంజినప్ప, జాకీర్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులతో దేశ సమైక్యతను దెబ్బతీయలేరు

- ఉగ్రదాడులకు ఎన్డీఏ ప్రభుత్వం ధీటైన జవాబిస్తుంది
- పహల్గామ్ ఘటన ఎంతో బాధించిందన్న అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**అనంతపురం, ఏప్రిల్ 23 మనం న్యూస్ ప్రతినిధి :** దాడులతో భారతదేశంలో సమైక్యతను దెబ్బతీ యాలన్న ఉగ్రవాదుల క్రూరమైన ఆలోచనలు చెల్లవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.. జమ్మూ కాశ్మీర్లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించదని వారు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించు కుంటారన్నారు. ఈ ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం తనకు చాలా బాధ కల్గించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కశ్మీర్లో ఇటీవల రికార్డు స్థాయిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఆ ప్రాంతాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు పన్ను తున్నారని అన్నారు. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా శాంతి విద్రోహ శక్తులుతమఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నా యన్నారు. ఇలాంటి వాటిని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా లు ఉపేక్షిం చరన్నారు. ఉగ్రవాద శక్తులను కూకటి వేళ్లతో పెకిలించేం దుకుభారతప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు.. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయ కత్వంలో తమ కూటమి ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుం దన్నారు. పహల్గామ్ ఘటనలో చనిపోయిన వారి ఆత్మలకుశాంతికలగాలనిభగవంతున్ని ప్రార్థిస్తు న్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన మంత్రి సవిత

– ఆరోగ్యానికి వ్యాయామం అవసరం – గత ప్రభుత్వంలో చేసిన అవినీతిని బయటకు తీస్తాం



**పెనుకొండ ఏప్రిల్ 23 మనం న్యూస్ :** పట్టణంలోని జూనియర్ కళాశాల నందు రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి సమాజంలో ఈ ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ధారుడ్యం లేక అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు.ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజల ఆర్యోగ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని త్వరలో మరికొన్ని చోట్ల ఇలాంటి జిమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.మంచి ఆహ్లాద కరమైన వాతావరణం లో జిమ్ ఏర్పాటు చేస్తుం డడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతి సొమ్ములను, స్కామ్లను అన్ని ఒక్కొక్కటిగా వెలికి తీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప ,మున్సి పల్ కమిషనర్‌సతీష్‌కుమార్,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మునిమడుగు వెంకటరాముడు, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య,బాబుల్‌రెడ్డి,త్రివేంద్రనాయుడు, వెంకట గిరి పాలెం శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పదోతరగతిలో స్కూల్ టాపర్‌గా గుత్తా రమ్యశ్రీ



**అనంతపురం, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో మండల కేంద్రమైన ముదిగుబ్బలో స్కూల్ టాపర్‌గా నిలిచారు గుత్తా రమ్యశ్రీ. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేసిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో 589 మార్కులు సాధించారు. మండలంలోని సానేవారిపల్లి గ్రామానికి చెందిన గుత్తా రమ్యశ్రీ ముదిగుబ్బలోని పివిఎస్ పాఠశాలలో పదోతరగతి చదివారు. రమ్యశ్రీ స్కూల్ టాపర్ గా నిలవడమే కాకుండా, మండల స్థాయిలో రెండో ర్యాంకును సాధించారు. విద్యార్థిని తల్లిదండ్రులు గుత్తా దామోదర్ నాయుడు, లావణ్య వ్యవసాయం చేస్తూ కష్టపడి కూతురుని చదివించారు. వారి పెద్ద కూతురు మంజుశ్రీ అనంతపురంలో ఇంటర్మీడియట్ సిబిఎస్ఈ పరీక్షలు రాశారు. తమకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూడా ఆడపిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు తల్లిదండ్రులు. పిల్లలు కూడా పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తున్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. ఉన్నత ఆశయ సాధన కోసం శక్తివంచనలేకుండాకృషిసాగిస్తున్నారు. మనోవికాసానికి, సమగ్ర అభివృద్ధికి విద్యాభ్యాసం తో పాటు ఆటపాటలలోకూడాతమనైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. రమ్యశ్రీ పదో తరగతి ఫలితాల్లో సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో 100కు 100 మార్కులు సాధించి తనప్రత్యేకతనుచాటుకున్నారు. మెరుగైన మార్కులు సాధించిన రమ్యశ్రీని, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యంతోపాటు,ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, బంధుమిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.తననుప్రోత్సహిస్తున్నతల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రమ్యశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఆస్తిని కాజేసి.. కన్న కొడుకే గెంటేశాడు

– న్యాయం చేయాలని వృద్ధ దంపతులు వేడుకోలు



**అనంతపురం, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** తమ పేరుమీద ఉన్న ఆస్తినంతా కాజేసిన కన్న కొడుకే తమను కాదని బయటకు గెంటేశాడని వృద్ధ దంపతులు వై.సి. నారాయణరెడ్డి, చెన్నమ్మలు కన్నీటిపర్యంతమయ్యారు. బుధవారం నగరంలోని రుద్రంపేటలో గల తన రెండవ కుమారుని స్వగృహంలో మీడియాతో వారికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనది కాట్నేకాలువ గ్రామమని, వ్యవసాయం చేసుకుంటూ దాదాపు 100 ఎకరాలు భూమిని సంపాదించానన్నారు. తనకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారన్నారు. తన ఆస్తిని తన ముగ్గురు కొడుకులకు సమానంగా రాయించి ఇచ్చి, తన పేరు మీద కూడా కొంత ఉంచుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా తనకు రెండు ఇళ్లు కూడా ఉన్నాయన్నారు. తన చిన్న కుమారుడు కేశవరెడ్డి వద్ద మేమిద్దరం ఉంటున్నామని, ఇంటి బాడుగలు కేశవరెడ్డి తీసుకునేవాడన్నారు. బిజినెస్ కోసం ఇంటిని తనఖా పెడతానని చెప్పాడని, అలాగే ఆస్తిలో ఏదో తగాదా ఉందని చెప్పడంతో ఆలోచించకుండా సంతకాలు చేశామన్నారు. రెండేళ్ళ గడిచిన తర్వాత తమను బయటకు గెంటేశాడని బోరున విలపించారు. కన్న తల్లిదండ్రులని చూడకుండా చేయి చేసుకున్నాడని, గొంతు నులిమాడని, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స కూడా చేయిం చుకున్నట్లు వైసీ నారాయణరెడ్డి ఆరోపించారు. ఇదే విషయంపై ఆర్డీవోను, పోలీసులను ఆశ్రయించి నప్పటికీ తనకెలాంటి న్యాయం జరగలేదని వాపోయాడు. ఇప్పటికైనా పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు తమ భూమిని, ఇంటిని ఇప్పించేలా చూడాలని వేడుకున్నారు.

# వృత్తి విద్యతో నైపుణ్యాలు మెరుగు...

**గార్లదిన్నె ఏప్రిల్ 23 మనంన్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ నందు 9 వ తరగతి, 10వ తరగతి ఇంటర్ చదువుతున్న విద్యార్థులను మెరుగు పరిచేందుకు వృత్తి విద్య ఎంతో ఉపయోగ పడుతుంది అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ తెలియ చేశారు. ఇందులో భాగంగాఒకేషనల్ విద్యార్థుల కు దసర మరియు మార్చి సెలవుల్లో సమగ్ర 10 రోజులు ఇంటర్న్ షిప్ పూర్తి చేసారు.ఇంటర్న్షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రిన్స్ పాల్ చేతులమీదుగా సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఇందులో భాగంగా కంప్యూటర్స్ ఐటీ ఒకేషనల్ ట్రెయినర్స్ మాస్టర్ నిరంజన్ రెడ్డి మరియు నరసింహా మూర్తి అప్పారల్ ( టెక్స్‌టైల్స్ ) ట్రైనర్ పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో భాష్యం ప్రభంజనం

**అనంతపురం, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అనంతపురం జిఎస్ నగర్ నందు గల భాష్యం విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. కే.సఫియా సుల్తానా 587 మార్కులతో టాపర్‌గా నిలించింది. 584 మార్కులతో శ్రీనిధి, 584 మార్కులతో వరుణ్, 583 మార్కులతో అమాన్, 582 మార్కులతో హిమ వర్షిత ఉత్తీర్ణత సాధించారు. వీరితో పాటు 550 పైన మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు 23 మంది ఉన్నారు. బాష్యం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జోన్ జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్స్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్, హెచ్ఎం, సిబ్బంది, పాల్గొనివిద్యార్థులనుతల్లిదండ్రులను పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.




# పది పరీక్షల్లో పేద కుటుంబం ఆణిముత్యం కీర్తన

– ప్రతిభ విద్యార్థిని అభినందించిన పాఠశాల యాజమాన్యం



**అమరాపురం, ఏప్రిల్ 23,మనంన్యూస్:** పదవతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలైన విషయం తెల్సిందే. మండల కేంద్రమైన అమరాపురంలో కుంచిటి వక్కలిగ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువు కున్న విద్యార్థిని ఈ. కీర్తన తండ్రి ఈరలింగప్ప కుమార్తె 584 మార్కులు సాధించి విజయదంక మ్రోగించింది. పేద కుటుంబంలో జన్మించిన కీర్తన ఆణిముత్యంను శ్రీ సాయి విద్య నికేతన్ పాఠశాల యాజమాన్యంతో పాటు, అమరాపురం కుంచిటి వక్కలిగాసేవా సమితి నాయకులు, కెంపే గౌడ యూత్స్ నాయకులు, కుంచిటి వక్కలిగా సముదాయం సోదరులు, తదితరులు ఆణిముత్యం కీర్తనను అభిమానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25న మడకశిరకు రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాక

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, ఏప్రిల్ 23,మనంన్యూస్:** ఇదే నెల 25న శుక్రవారం మడకశిరకు రాష్ట్ర రోడ్డు రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి వస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్‌తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నూతనంగానిర్మించిన ఇండోర్ స్టేడియంను మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు.మధ్యాహ్నంమడకశిర ఆర్టీసీ డిపోకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభిస్తారన్నారు.అదేవిదంగా మడకశిర పట్టణంలో రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్,దేశ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రాంల విగ్రహాలు ఏర్పాటుకు శంకుస్థాపన, మడకశిర ఆర్టీసీ డిపోను సందర్శిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమంత్రి మీడియా సమావేశంలో పాల్గొంటారని ఎమ్మెల్యే వివరించారు.

# బెట్టింగుకు అలవాటు పడితే జీవితాలు నాశనం

– యువత చెడు అలవాట్లకు దూరమైతే ఉజ్వల భవిష్యత్తు

– రెండో పట్టణ సీఐ మస్తాన్



**గుంతకల్లు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** యువత ఆన్లైన్ బెట్టింగ్,క్రికెట్ బెట్టింగ్, మట్కా,గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, యువత చెడు అలవాట్లకు దూరమైతే మంచి భవిష్యత్తు ఉంటుందని రెండో పట్టణ సీఐ మస్తాన్ అన్నారు. జిల్లా ఎస్పీ పి జగదీశ్, గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, ఆదేశాల మేరకు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్లోబుధవారం సిఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే ఆశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగొట్టుకొంటున్నారు. రెండు రోజుల క్రితం హిందూపురంలో ఒక యువకుడు బెట్టింగ్ భూతానికి బలైపోయాడని అలా ఎవరు కూడా తమ పిల్లలకు రాదని తెలియజేశారు .అలాంటి పరిస్థితి మన గుంతకల్ పట్టణంలో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై వుం డాలన్నారు.అలాగే సిటీ కల్చర్‌లో గంజాయికు యువత ఎక్కువ గాబానిసైఅవుతూప్రాణాలనుతీసుకుంటున్నారు.అలాంటి సంఘటనలు జరగకుండాఉండటానికిప్రతిఒక్కరూసహకరించాలన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా వుంచి ఇలా బెట్టింగ్ మద్యపానం గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలీసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై వుంటే వారి సమాచారంతెలిపితేవారికికౌన్సిలింగ్‌ఇస్తామన్నారు.అదే విదంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని గుంతకల్ రెండో పట్టణ సీఐ ఏపీ మస్తాన్ తెలిపారు.

# వాడివేడిగా మున్సిపల్,కౌన్సిల్ సమావేశం..



- అక్రమ లేఅవుట్లపై ఇరుపార్టీల నేతలు ఆరోపణలు
- గత నాలుగు సంవత్సరాల వర్కులు పూర్తి కాలేదు
- వార్డు ప్రజలకు అభివృద్ధిపై ఏమి సమాధానం చెప్పాలి కౌన్సిలర్ల ఆవేదన

**గుంతకల్లు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లులో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. పట్టణంలోని అక్రమ లేఅవుట్లు అక్రమ భవన నిర్మాణాలు అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ తో వాటిపై ఆరోపించారు.మున్సిపల్? ఛైర్మన్? ఎన్ భవాని అధ్యక్షతన జరిగిన కౌన్సిల్? సమావేశంలో ఇరుపక్షాల సభ్యులు పట్టణంలో అనుమతి లేకుండా జరుగుతున్న అక్రమ లేఅవుట్ల గురించి చర్చించారు. దీని వల్ల పట్టణంలోని ప్రజలు నష్టపోతున్నారని ఛైర్మన్?కు తెలియ జేశారు. గుంతకలలో ఎక్కడ చూసినా డ్రైనేజీలు ప్యాకింగ్ వర్కులు సిసి రోడ్లు త్రాగునీటి సమస్యలపై ప్రజలకు వసతులు కల్పించకుండా మున్సిపల్ సిబ్బంది ఎం ఈ, టౌన్ ప్లానింగ్ ఏసిపి,శానిటేషన్ ఇన్స్పెక్టర్, మేనేజర్ తదితర సిబ్బంది వార్డులలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని టీడీపీ కౌన్సిలర్లు వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు మున్సిపాలిటీ కమిషనర్ పై ధ్వజమెత్తారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో వార్డు సమస్యలపై తీసు కొచ్చి పెట్టిన ఏ ఒక్క అభివృద్ధి పనులు నాలుగు సంవత్సరాలుగా ఎక్కడ జరగలేదన్నారు. ఇంజ నీరింగ్? శాఖ పనుల నిర్మాణాల్లో చేస్తున్న అధికా రుల అలసత్వంపై విపక్షాల సభ్యులు ధ్వజమెత్తారు. అక్రమ లేవుట్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని ఇరుపార్టీల సభ్యులు స్పష్టం చేశారు. టిడిపి వైసిపి పార్టీల కౌన్సిలర్లు ఊడదాల ప్రభాకర్, లింగన్న కాసేపు వాడివేడిగా ఒకరిపై ఒకరు మాటల యుద్ధంతో వాగ్వాదం చోటు చేసుకుంది. తోటి కౌన్సిలర్లు సమస్యను సర్దుబాటు చేశారు కాబట్టి గొడవ సర్దుబాటు అయింది. లేదంటే కౌన్సిల్ సమావేశంలోనే కొట్టుకునే పరిస్థితి ఏర్పడిందని కౌన్సిల్ సభ్యులు వెల్లడించారు. గుంతకల్లు పట్టణంలో 37 వార్డుల సమస్యలపై పరిష్కరించాల్సినఅధ్యక్షులు చైర్పర్సన్ మున్సిపల్ కమిషనర్ మౌనం పాటించారని గొడవ కాకుండా కౌన్సిలర్లు చెప్పిన విషయాలపై చర్చించి గొడవను అదుపు చేయకుండా ఇరు పార్టీల నాయకుల వాగ్వాదాలను వింటూ చూస్తున్నారు. ఇది ఇప్ప టివరకు కౌన్సిల్ సమావేశంలో ఇలాంటి ఘర్షణ చోటు చేసుకోలేదని కౌన్సిల్ సభ్యులు తెలిపారు. గుంతకల్లు పట్టణంలో ఆలూరు రోడ్ లో ముస్లిం స్మశానవాటికకోసంభూమివిషయంపై ప్రజా అబి ప్రాయాలకోసం కమిషనర్ పెట్టిన వాటిపై ఎవరికి అభ్యంతరంలేదనిఅజెండాలోఆమోదించి పొందు పరచారనిఅయితే దీన్ని మున్సిపల్ కౌన్సిలర్ వై. సుధాకర్ స్మశానవాటికను9మంది అర్జీదారులు ని రాకరించారనిఅయితేఅజెండాలోఎవరికిఅభ్యం తం ంలేదనిఆమోదించారనిచెప్పడంఇది మోసపూరి త మైనచర్యఅనిమున్సిపల్‌కమిషనర్‌ని ప్రశ్నించారు.



# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అగ్రస్థానంలో శ్రీ చైతన్య



**అనంతపురం, ఏప్రిల్ 23, మనంన్యూస్ :** బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 6 మంది 596 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారని ఆ సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక క్రమ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య స్కూలుకు చెందిన రోహిత్ సాయి 596 మార్కులు, అనంతపురం -3 రెసిడెన్షియల్ క్యాంపస్ కు చెందిన వికాస్ రెడ్డి 596 మార్కులు, అనంతపురం ఐపీఎల్ క్యాంపస్ కు చెందిన లక్ష్మీ చాతుర్య 596 మార్కులు, గుంతకల్లు-3 బ్రాంచ్ కు చెందిన దీక్షిత్ 596 మార్కులు, హిందూపురం బ్రాంచ్ కు చెందిన శోభిక లక్ష్మి 596 మార్కులు, గోరంట్ల బ్రాంచ్ కు చెందిన వివేకానంద రెడ్డి 596 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలియజేశారు. అంతేకాకుండా నలుగురు విద్యార్థులు 595 మార్కులు, 590 కి పైన మార్కులు 56 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలోనే అత్యధిక మార్కులు సాధించి మరొకసారి శ్రీ చైతన్య స్కూల్ కీర్తి ప్రతిష్టలను జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేశారని అన్నారు. ఇంతటి ఘన విజయంతో శ్రీ చైతన్య విద్యా సంస్థలకు మరి ఏ విద్యాసంస్థ సాటి రాదని, మరొకసారి రుజువైందని తెలియ జేశారు. ఈ ఘన విజయానికి కారణం శ్రీ చైతన్య మేనేజ్మెంట్ తయారుచేసిన అకడమిక్ షెడ్యూల్, క్షేత్రస్థాయిలో ఆ షెడ్యూల్ ను పూర్తిస్థాయిలో పర్యవేక్షిం చడం,ఇంప్లిమెంట్ చేయడం వలన ఈ ఘనవిజయం సాధ్యమైనదని అన్నారు. అకడమిక్‌షెడ్యూల్‌కు తోడు విద్యార్థుల యొక్క కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల యొక్క అంకుటిత దీక్ష, అంకితభావంతో పనిచేయడం వలన ఇంతటి ఘన విజయం సాధ్యమైనదని అన్నారు. ఇంతటి ఘన విజయానికి కారుకులైన ఉపా ధ్యాయులకు, తల్లిదండ్రులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విజయంసందర్భంగావిద్యార్థులకుకేక్‌కట్‌చేసి, మిఠాయిలు పంచి విద్యార్థులతో విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్,సమీనా ఖాన్,తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత,శ్రీదేవి,రాధిక,కరీం,కోఆర్డినేటర్లురాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

- 28 మంది పర్యాటకుల మృతి అత్యంత బాధాకరం - జనసేన పార్టీ కార్యాలయం వద్ద జెండా అవతనం - సప్తగిరి సర్కిల్లో క్యాండిల్ ర్యాలీ

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు.. జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనలతో మూడు రోజులపాటు సంతాప దినాలు..

**అనంతపురం, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని బైసారన్ వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పైశాచిక దాడిలో 28 మంది మృతి చెందడం అత్యంత బాధాకరం. ఈ హేయమైన దుర్ఘటనను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ అన్నారు. జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనలతో జనసేన మూడు రోజులపాటు సంతాప దినాలను పాటిస్తోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం అనంతపురం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాను అవతనం చేశారు. సాయంత్రం సప్తగిరి సర్కిల్ లో మృతుల ఆత్మకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్లో పర్యాటకుల రద్దీ పెరుగుతుండడంతో ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు రక్త దాహంతో ఇంత పైశాచికత్వానికి పాల్పడ్డారని, ఎన్డీఏ ప్రభుత్వం ఉగ్రవాదుల దుశ్చర్యలను సహించే పరిస్థితి లేదని, జమ్మూ కాశ్మీర్లో అత్యంత త్వరగా శాంతి వాతావరణాన్ని స్థాపిస్తుందని మీడియా వద్ద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా




కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్ నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీరమహిళలుఅనసూయ, మంజుల, శరణ్య నాయకులు చిరు, వెంకట సాయి, బళ్లారి అనిల్, హిద్దూ, ప్రసాద్, హరి, వంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల నిరసన

- అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరం
- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి




**ధర్మవరం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదదాడిలో28 మంది అమాయకపు పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలతో కలిసి బుధవారం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మధు సూదన రెడ్డి మాట్లాడుతూ పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులైన 28 మంది పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.ఈ దాడిని తమ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఉగ్రవాదులకు దమ్ము, ధైర్యం ఉంటే ఎదుర్కోవాలి తప్పా ఇలా మారువేషంలో వచ్చి దాడులు చేయడం పిరికి పందచర్యయనిపేర్కొన్నారు.భారతదేశంఒక్కసారి యుద్ధం ప్రకటిస్తే భారతీయ సైన్యం కచ్చితంగా వారిని అంతం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో 10 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి పంపిణీ



**గుంతకల్లు ఏప్రిల్ 23 మనంన్యూస్ :** యాక్సిడెంట్లో గాయపడ్డ కార్యకర్తకు 10 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చరవతో బాధిత కుటుంబానికి గుంతకల్లు ఇన్చార్జ్ కుమ్మనూరు నారాయణస్వామి ఎల్ ఓ సి ని అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ గుత్తి పట్టణంలో జంగాల కాలనీ చెందిన అశ్వ విజయ్ అనే టిడిపి కార్యకర్త కు 10-04-2025 రోజున ఘోరమైన రోడ్డు ప్రమాదం జరగడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకుగుంతకల్‌నియోజకవర్గసభ్యులుగుమ్మనూరుజయరాంని ఆశ్రయి ంచగా కేవలం 24 గంటల సమయంలోనే స్పందించి ప్రభుత్వం నుంచి పదిలక్షలరూపాయలుసీఎంఆర్‌ఎఫ్‌ఎల్‌ఓసివచ్చేలాఎమ్మెల్యేచొరవ తీసుకున్నా రనిఈమేరకుకుటుంబసభ్యులకుఅందించిఅండగానిలబడడం జరిగిందన్నారు.

# కస్తూరి భా గాంధీ విద్యాలయంలో ఉత్తమ ప్రతిభ చాటిన పదవ తరగతి విద్యార్థులు

**అగళి,ఏప్రిల్ 23మనంన్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీవిద్యాలయంలోచదివినవిద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచారు. 35మందివిద్యార్థులుపరీక్షలు రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. దీంతో83శాతంఉతిర్ణతతోమండలంలో మొదటి స్థానం కేజీబీవీ సాధించిందని ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీలో ఎన్ రక్షిత 532/600 మార్కులు సాధించి మొదటి స్థానం లో నిలువగా, నవ్య శ్రీ496/600మార్కులుసాధించిద్వితీయస్థానంలో,అంజలి 492/600 మార్కు లుసాధించితృతీయస్థానంలోనిలిచారు.వీరితో పాటు ఉత్తీర్ణత సాధించిన విద్యా ర్థులందరికిప్రిన్సిపాల్‌నాగరత్నమ్మ,ఉపాధ్యాయులుఅభినందనలు తెలిపారు.





## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రదర్శన చాటిన నాగార్జున స్కూల్

- కరెస్పాండెంట్ బాల రామాంజనేయులు



**ధర్మవరం ఏప్రిల్ 23 మనంన్యూస్ :** పట్టణంలోని పిఆర్‌టి స్ట్రీట్ నందుగల నాగార్జున స్కూల్ నందు విద్యార్థులు అత్యధిక మార్కులతో పదవ తరగతిలో తమ ప్రదర్శనతో కూడిన సత్తాను చాటడం జరిగిందని కరెస్పాండెంట్‌బాలరామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా 17మంది పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణులు కావడంజరిగిందనిఆనందాన్నివ్యక్తంచేశారు. 590సాధించినభావనకు మా ర్కులు రావడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు టీ భావనను పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు . ఈ విజయానికి తోడ్పడిన మా ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకి,విద్యార్థులందరికీవారు అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాల్లోనూ సత్తా చాటిన బీసీ గురుకుల విద్యార్థినులు





**చిలమత్తూరు, ఏప్రిల్ 23, మనం న్యూస్ :**మండల పరిధిలోని టేకులోడు క్రాస్‌లోఉన్నమహాత్మాజ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినులు పదోతరగతిఫలితాల్లోసత్తాచాటారు. బుధవారం వెలవడిన ఫలితాల్లో పాఠశాల బాలికలు 78 మందికి 75మంది ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. విద్యార్థిని స్పందన 600 మార్కులకు 587 మార్కులు సాధించి టాప్ స్కోరర్‌గా నిలిచింది. భానుశ్రీ 576 మార్కులు, కీర్తన 573 మార్కులతో తర్వాత స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినులను అభిందించారు.

## పదో తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

**గార్లదిన్నె ఏప్రిల్ 23 మనంన్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాల 10వ తరగతి ఫలితాలలో ఆదర్శవంతమైన ఫలితాలు సాధించి. 89 మందికి గాను 76 మంది ఉత్తీర్ణులై 85% ఉత్తీర్ణత శాతం సాధించారు అని ప్రిన్సిపల్ సతీష్ పేర్కొన్నారు . సాయి అఖిల రెడ్డి 577, బాలచేతన్ 575, లిఖిత 564, ఈశ్వరయ్య 543, మౌనిక భాయ్ 538, లక్ష్మి 530, జ్యోత్న్న 526, సౌమ్య 523, ప్రవల్లిక 521, నవ్యశ్రీ 521, ఇలా మొత్తం పాఠశాలలో 500 పైన మార్కులు 16 మంది విద్యార్థులు సాధించారు. గ్రామీణ పేద విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయ బృందం హర్షాతిరేకం వ్యక్తం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## శివరాంపేటలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం

**కూడేరు ఏప్రిల్ 23 మనంన్యూస్ :** కూడేరు మండల పరిధిలోని శివ రాంపేట అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు బుధవారం ఎన్రోల్మెంట్ డ్రైవ్‌కార్యక్రమాన్నినిర్వహించారు. ఆసెంటర్లోఉన్న12మందిఐదు సంవత్సరాలు పైబడిన విద్యార్థులను ఎంపీపీ పాఠశాలలో మొదటి తరగతికి ప్రమోట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ శ్యామల, ఎంపీపీ స్కూల్‌హెచ్‌ఎంగీతావాణి,టీచర్‌సురేఖ,పిల్లలువారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 100% స్ట్రైక్ రేట్స్ సాధించిన శ్రీ సాయి యేసు స్కూల్

మండల టాప్ మార్కులు పాఠశాల విద్యార్థుల సొంతం





**చిలమత్తూరు, ఏప్రిల్ 23, మనంన్యూస్:** నిన్న విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చిలమత్తూరులోని ఎస్ఎస్ వైవిఎన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. " రక్షితా రెడ్డి" విద్యార్థి 600కు 589 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. రెండో స్థానంలో ఇదే పాఠశాల చెందిన హర్షితా రెడ్డి 585, మూడో స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన చంద్రశేఖర్ యాదవ్ నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థులను కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి అభిందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, పాఠశాల అధ్యక్షులు రాధా మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది ప్రతి విద్యార్థిని ప్రోత్సహించే విధంగా పాఠశాల తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5 వేలు అందజేస్తామన్నారు. తమ పాఠశాల క్రమశిక్షణకూ, ఉత్తమ విద్యా బోధనకూ కట్టుబడి ఉందని తెలిపారు. నిరంతరం విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా ర్థులను తీర్చి దిద్దుతూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింతమెరుగైనఫలితాలుతీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ పాఠశాల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

## పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పౌర సన్మానం

**హిందూపురం ఏప్రిల్ 23 (మనంన్యూస్):** స్థానిక యంజియం క్రీడామై దానాన్ని బుదవారం టిడిపి నాయకులు - అధికారులు పరిశీలించారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. ఈనెల 28 న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకోకున్నారు. ఈ సందర్భాన్ని పరిష్క రించుకొని హిందూపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పద్మ భూషణడుకు ఘనంగా పౌర సన్మాన కార్యక్రమాన్ని మే 4న ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. యంజియం క్రీడా మైదానంలో సాయంత్రము జరిగే కార్యక్రమం ప్రజలు లెక్కించేందుకు సభాస్థలి ఏర్పాట్లు బారికెట్లు అమర్చడం వాహనాల పార్కింగ్ వంటివి ఎలాచేయాలని అందుకు సంబంధించిన ప్రదేశాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకుల



మాట్లాడుతూ సినీ రంగానికి తెలుగు ప్రేక్షకులకు తన అద్భుతమైన నటన చాతుర్యంతో ఎన్నో విజయవంతమైన సినిమాలు అందించి ప్రేక్షకులకు వినోదాన్నిపంచిపెట్టారు. సందేశాత్మ మైన చిత్రాలు ద్వారా గొప్ప సందేశం అందిం చారు. తన నటనను మెచ్చి కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డు ఇవ్వడం హిందూపురం ప్రజలకు గర్వ కారంగా భావిస్తూ హిందూపురం పుర ప్రజల చేపౌరసన్మాన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారనిఅన్ని వర్గాల వారు కులమత వర్గ రాజకీయపార్టీలకుఅతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలనివారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర , పిఎ బాలాజీ ,మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ,మాజీ మున్సిపల్ చైర్మన్ జే.వి.అనిల్ కుమార్,రాష్ట్రవాల్మీకికార్పొరేషన్ డైరెక్టర్ భేవినహల్లి ఆనంద్,రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ,కౌన్సిలర్ సతీష్, నాగరాజు,రాము, నజీర్, భార్గవ్ అమీన్ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్య తోనే మనిషికి తగిన గుర్తింపు:ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

చదువే మన పిల్లలకు శాశ్వత ఆస్తి - ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించండి - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




**ఓడి చెరువు, ఏప్రిల్ 23, మనం న్యూస్:** విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన వశిష్ట స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివిస్తే భవిష్యత్ లో వారికి శాశ్వత ఆస్తి అవుతుందని అన్నారు. బాలిక బాలుడు అనే తేడా లేకుండా పిల్లలను బాగా చదివించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తల్లిదండ్రులను కోరారు. పదవ తరగతి లో ఉత్తీర్ణులైన పుట్టపర్తి నియోజకవర్గ విద్యార్థులందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరో హించాలని కోరారు. విద్యార్థులు ఇష్టమైన రంగాన్ని ఎన్నుకొని అందులో రాణించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు మానవతా విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నతశిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించాలని కోరారు. పిల్లలకు మనము ఇచ్చే చదివే శాశ్విత ఆస్తి అని పేర్కొన్నారు. పదవ తరగతిలో రాష్ట్ర నాలుగో ర్యాంకు నచ్చాయి జిల్లాలో స్థానం సంపాదించిన ఓడి చెరువు మండలం వడ్డీవారిపల్లి చెందిన ఉత్తం రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డిని , 591 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన నవదీప్, 586 మార్కులు సాధించిన హర్షిని నితో పాటు వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందించారు. అలాగే వశిష్ఠ పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలోమండలకన్వీనర్‌జయచంద్ర,ఎస్ఐ మల్లిఖార్జునరెడ్డి,వశిష్ఠపాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యా యులు,సిబ్బంది ,విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ,స్థానిక టీడీపీ నాయకులు ,అభిమానులు పాల్గొన్నారు.

## పదో తరగతి కస్తూర్బా విద్యార్థులు సత్ఫలితాలు

కస్తూరిబా ప్రిన్సిపాల్ నాగ సత్య హర్షం

**గార్లదిన్నె ఏప్రిల్ 23 మనం న్యూస్:** పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా బాలిక విద్యాలయం నందు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి విద్యార్థులు 36 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ నాగ సత్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 578/600 మార్కులతో ఎం. కావ్య గార్లదిన్నె మండలం టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో అమూల్య 519 /600, మూడవ స్థానంలో ఏ. భారతీ 502 సాధించారని ఆమె తెలిపారు. మండలంలో ఉత్తీర్ణత టాపర్ జాబితాలో కావ్యకిస్థానం లభించడం పట్ల ప్రిన్సిపల్ ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా రెండవ స్థానంలో అమూల్యా 519 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. వీరంతా పేద కుటుంబాల నుండి వచ్చినసరస్వతిఆణిముత్యాలనికస్తూర్బా పాఠశాల లో ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఆర్థిక భరోసాఇస్తుందని అన్నారు. చదువులోనే కాకుండా స్పోర్ట్స్అండ్ గేమ్స్‌లో కూడా పిల్లలకు ఉన్నతమైన




కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ తల్లిదండ్రులు తన పిల్లల ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్ కోసం కస్తూరిబా పాఠశాలలో చేర్పించే విధంగా ఆలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ నాగ సత్య విజ్ఞప్తి చేసారు.

# పుస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి

▪ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ శంకర్ గౌడ్ ▪ పుస్తక వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు




**అనంతపురం, ఏప్రిల్ 23, మనంన్యూస్:** పుస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి చెందుతుందని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ శంకర్ గౌడ్ పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పిటిసి గ్రౌండ్ ముఖద్వారం దగ్గర జెవివి పుస్తక వారోత్సవాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ గౌడ్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వచ్చాక ప్రజలలో పుస్తక పఠన ఆసక్తి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. నేటి సమాజంలో పుస్తకాలు చదివే వాళ్లు బాగా తగ్గిపోయారని ఇది చాలా ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మనకు అవసరమైన సంక్షిప్త సమాచారం కేవలం పుస్తకాల ద్వారా మాత్రమే లభిస్తుందని అలాకాకుండా ఎవరో చెప్పిన విషయాన్ని నిజమని నమ్మడం ద్వారా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా విషయాన్ని తెలుసుకోవడమే కాకుండా మానవ మేధస్సు అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతుందని చెప్పారు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ విధిగా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ఈ విషయంలో జెవివి నగర కమిటీ చేస్తున్న ఈ ప్రయత్నం అభినందించదగ్గ విషయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 23 నుంచి 30 వరకు గల ఎనిమిది రోజులపాటు జెవివి ఆధ్వర్యంలో పుస్తక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రజలతో పుస్తకాలను చదివించడమే ఈ కార్యక్రమం ముఖ్య ధ్యేయమని రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్ అన్నారు. ఈ అవకాశాన్ని పుస్తక ప్రియులు సద్విని చేసుకోవాలని పాఠకులను కోరారు. మరో మూడు రోజులు పాటు ఇక్కడే ఈ ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ నాయకులు కృష్ణమోహన్, ప్రజా సంఘాల నాయకులు రామిరెడ్డి, బాలకృష్ణ, ఎస్కేయు విశ్రాంత అధ్యాపకులు కె. మల్లికార్జున రెడ్డి, జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి, కె.వీరరాజు నాయకులు తిరుపాలు, లక్ష్మీనారాయణ ప్రసాద్ రెడ్డి రామకృష్ణ, ఎర్రి స్వామి, ముత్యాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ దాడి అమానవీయం : సిపిఎం

– సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన



**అనంతపురం, ఏప్రిల్ 23, మనంన్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై మొన్న జరిగిన ఉగ్రదాడిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంఘీభావంగా సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం టవర్ క్లాక్ దగ్గర కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానవీయ దాడి అని, పిరికిపందల చర్యని అన్నారు. ఇలాంటి హింసను తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు తీవ్రంగా బాధ కలిగిస్తాయని ఆమోదయోగ్యం కాదని అన్నారు. హింసతో ఎటువంటి ప్రయోజనం లేదని, ఇలాంటి హింసను అన్ని వైపుల నుండి ఖండించాలని ,అమాయక పర్యాటకులపై ఇటువంటి పిరికి దాడులకు నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నేరస్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు . కాశ్మీర్ అంతా బాగుందని శాంతి భద్రతలు బేషుగ్గా పునరుద్ధరించామని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారం పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తుందని సిపిఎం పేర్కొంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్మూ కాశ్మీర్ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముత్తుజ, ప్రకాష్ , వలీ, గోపాల్ , ఇర్ఫాన్, మసూద్, నగర కమిటీ సభ్యులు జీవ, రాజు, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, వెంకట, నూరుల్ల జాకీర్, నజీర్ , రామాంజి, శంషాద్, శంకర్, హాజీ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లిలో కాఫీ విత్ వైసీపీ క్యాడర్ ప్రోగ్రాం

– కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది – మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షు రాలు ఉషాశ్రీచరణ్





**పెనుకొండ ఏప్రిల్ 23 మనంన్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో బుధవారం మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఉషాశ్రీచరణ్ ఉదయమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కాఫీ విత్ వైసీపీ క్యాడర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి, అందరినీ పలకరిస్తూ వైసీపీ ప్రభుత్వంలో జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని నమ్మించి మోసం చేసిందని, ఇలాంటి చంద్రబాబును నమ్మి మోసపోకండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వాల్మీకి విభాగ సంఘం అధ్యక్షుడు పోగాకు రామచంద్ర, మండల కన్వీనర్ పుప్పం సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ నరసింహా, ఇస్లాపురం మాజీ సింగల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మరియు కృష్ణారెడ్డి, శెట్టిపల్లి సర్పంచ్ సాయి నాయక్, ఎంపీటీసీ శ్రీధర్ నాయక్, దుద్దేబండ సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, గుట్టూరు ఎంపీటీసీ నిర్మల నారాయణ స్వామి,నాయకులు జయశంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చెన్నకేశవులు, సద్దాం, యాసీన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన కొడిగెనహళ్లి విద్యార్థులు




**పెనుకొండ/పరిగి ఏప్రిల్ 23 (మనంన్యూస్) :** ఈ యేడాది మార్చి – 2025 లో నిర్వహించిన ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఇద్దరు ఏపి గురుకుల పాఠశాల కొడిగెనహళ్లి విద్యార్థులు 595 , 594 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో శ్రీ సత్య సాయి జిల్లా ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు వరుసగా 595,595, 594, 594,593,592,591,590,590, మార్కులతో విజయభేరి మ్రోగించారు. అలాగే రాష్ట్రంలోని ఏపీఆర్ఈఐ సొసైటీ పరిధిలో ఉన్న స్కూళ్లలో కూడా స్టేట్ ఫస్ట్ , సెకండ్ ర్యాంక్ లను సాధించారని ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులకు , బోధన , బోధ నేతర సిబ్బందికి పాఠశాల ప్రిన్సిపాల్ యన్ వి మురళీధర బాబు శుభాభినందనలు తెలియజేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి దుశ్చర్య

▪ జనసేన మూడు సంతాప దినాలు

▪ పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**అనంతపురం, ఏప్రిల్ 23 మనంన్యూస్ :** జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న శాంతి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఉగ్రవాదులు అమాయకులైన పర్యాటకులపై దాడి చేసి 28 మందిని హతమార్చడం అత్యంత దుశ్చర్య అని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్తి చంద్ర శేఖర్ అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలను పాటిస్తున్నారు. బుధవారం పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుక్కపట్నం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వం ఇలాంటి పైశాచిక చర్యలను ఉపేక్షించబోదని, ఈ దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పీచమణుస్తుందన్నారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జనసేన పార్టీ తరపున మృతుల కుటుంబాలకు పత్తి చంద్రశేఖర్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయరాం, టౌన్ అధ్యక్షులు శ్రీనివాసులు, పూల శివప్రసాద్, జనార్ధన్, గూడ సోము, విష్ణువర్ధన్, గోవర్ధన్, టైలర్ శివ, మహేష్, పెయింటర్ వెంకటేశ్, నీటి సంఘం వైస్ చైర్మన్ సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**ఆమడగూరు ఏప్రిల్ 23 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా అమడుగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 –2025 విద్యా సంవత్సరానికి గాను 80 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగినది. ఇందులో ఆరు మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించడం జరిగినది, ఇందులో బాలికలు ఐదు మంది బాలురు ఒకరు ఉండడం గమనార్హం. పి సాయి దీక్షిత,బి మధులత,బి ఆర్థిక,ఐ సురేఖ,జి ఆర్థిక వి గౌతమ్ సాయి కుమార్, వీరిలో సాయి దీక్షిత 540 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంసాధించడంజరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సహకరించిన బోధించిన ఉపాధ్యాయులకు,పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు, సహకరించినతల్లిదండ్రులకుఅభినందనలుతెలియజేయడంజరిగినది. ఈ సందర్భంగా అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది.

## 14న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆహ్వానించిన గురుస్వామి విజయ్ కుమార్

**ధర్మవరం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని చెలిమి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం మే 14న ప్రారంభం కానుంది. కాగా దేవాలయ ప్రారంభోత్సవానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ధర్మవరం అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ వారు ఆహ్వానించారు. బుధవారం అనంతపురంలోని పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో గురుస్వామి విజయ్ కుమార్, దేవాలయం కమిటీ వారు సునీతమ్మను కలసి ఆమెకు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.



## భూ సమస్యలను పరిష్కరించండి

– తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన జేపీసీ నాయకులు



**బెలుగుప్ప ఏప్రిల్ 23 మనంన్యూస్ :** మండల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కార మార్గం చూపి న్యాయం చేయాలని ఎమ్మార్వోకి ఎస్సీ ఎస్టీ జేపీసీ కమిటీ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రెవిన్యూ సమస్యలకు మూల కారకులు రెవెన్యూ అధికారులే కారణమని సంవత్స రాల పాటు నెలల పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ కోర్టు చుట్టూ తిరిగిన న్యాయం జరగడంలేదని భవి ష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇక్కడే న్యాయం జరిగితే ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు వెళతారని ఫిర్యాదులో పేర్కొ నడం జరిగింది. సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేస్తామని ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేపీసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప, జిల్లా జేపీసీ నాయకులు దోన తిమ్మప్ప, యలవలవంక తిమ్మప్ప ,నారాయణ, కొండాపురం చనమల్లి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ రామస్వామి భూములు వేలం



**బెలుగుప్ప మార్చి 23 మనంన్యూస్ :** మండల పరిధిలోని రామ సాగరం గ్రామంలో వెలిసిన శ్రీ రామస్వామి దేవాలయములకు సంబంధించిన భూములను వేలం ఇవ్వడం జరిగింది. దేవాదాయ శాఖకు సంబంధించిన అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి వన్నూరు స్వామి సమక్షంలో కార్యనిర్వాహణ అధికారి బి. రాము ఆధ్వర్యంలో ఈ వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఈ భూములకు కేవలం 30000 రూపాయలు మాత్రమే వేలం పాట పాడడం జరిగింది. అయితే ఈ సంవత్సరం 1,27 000 రూపాయలకు వేలంపాట జరిగినట్లు వారు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 97 వేల రూపాయలు ఎక్కువ వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది ఆనందు, ఆదినారా యణ రెడ్డి, బాలరాజు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్య ప్రోత్సాహక బహుమతుల ప్రధానం




**బెలుగుప్ప ఏప్రిల్ 23 మనంన్యూస్ :** సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోబుధవారంఘనంగావిద్యాప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం కాన్వికేషన్ ట్రెడిషన్ ప్రోగ్రాం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యంతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చున్నారు. విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతోనే పాఠశాల యాజమాన్యం విద్యా ప్రోత్సాహక బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం భారతి,ఎర్రి స్వామి, శివ, రఫీదా బేగం, మమత,నాగవేణి,శిరీష,మాలశ్రీ, నవీన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి

- వచ్చే గ్రీవెన్స్ నాటికి ఏ అర్జీ పెండింగ్ ఉండకూడదు
- ప్రజలకు సేవ చేసే అదృష్టం మనకు దేవుడిచ్చిన వరం..
- కలిసి కట్టుగా ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం
- ఓడి చెరువులో నిర్వహించిన ఎమ్మెల్యే గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన
- భారీగా తరలివచ్చిన వచ్చిన ప్రజలు
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**ఓడి చెరువు ఏప్రిల్ 23, మనంన్యూస్:** ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగానికి సూచించారు. గత గ్రీవెన్స్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపారో వాటిని వెల్లడించాలని ఆయా మండలాల వారిగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత అర్జీలకు పరిష్కారం చూపకుండా తిరిగి అదే సమస్యపై అర్జీలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇకపై ప్రతి గ్రీవెన్స్ లో వచ్చే ప్రజా సమస్యల ను వచ్చే గ్రీవెన్స్ నాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అలా చూపని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భూ సమస్యలపై మధ్య మార్గంగా ఇరు వర్గాలను కూర్చోబెట్టుకొని రికార్డు ప్రకారం వాటి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. గ్రామంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. త్రాగునీటి కి ఇబ్బందులు ఉన్న చోట ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు , డ్రైనేజీ ,లైట్లు, ఉపాధి హామీ పనులు ఎక్కువగా చూపిం చాలని సూచించారు. ఇళ్ల స్థలాల సమస్యలపైన, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ, త్రాగునీరు ,ఇళ్ల స్థలాలు, ఇండ్లు ,పింఛన్లు , ఉపాధి పనులు, పాత పెండింగ్ పనులకు బిల్లులు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఓడి చెరువు నుంచి బాబాసపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని వాటిని రోడ్డు విస్తరణ పనులు చేపట్టి న్యాయం చేయాలని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. మామిళ్ళకుంట్లపల్లి నుంచి ఓడి చెరువుకు గతంలో ఉన్న పూర్వ దారిని వెడల్పు చేసే విధంగా అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఓడి మండల కేంద్రంలో పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ,బిజెపి జనసేన నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరారు. పేదలకు నీళ్ల పట్టాలు నూతన ఎన్టీఆర్ గృహాలు నూతన పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమానికి అమడ గూరు ,ఓడి చెరువు ,నల్లమాడ మండలాల నుంచి వందలాదిమంది ప్రజలు తరలివచ్చారు. భూ సమస్యలు, త్రాగునీటి ఎద్దడి, రోడ్లు, ఉపాధి కల్పించాలని ప్రజల నుంచి సుమారు 238 అర్జీలను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ స్వీకరించారు . ఈ కార్యక్రమంలో మూడు మండ లాల తహసిల్దార్లు ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ పం చాయతీరాజ్ ,ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ , డ్వామా ,డి ఆర్ డి ఏ, అగ్రికల్చర్ ,హార్టికల్చర్ , ఐసిడిఎస్, రెవిన్యూ ,పోలీస్ తదితర శాఖ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కన్వీనర్లు జయచంద్ర,గోపాల్ రెడ్డి, మైలే శివశంకర్ ,రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, మాజీ జెడ్పీటీసీ లు పిట్టా ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు బొద్దు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా,జాకీర్ ,రామాంజి ,జనసేన కన్వీనర్లు మేకల ఈశ్వర్ , బీజేపీ వీరాంజి , కూటమి పార్టీల నాయ కులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా వైసిపి నాయకులు నిరసన



**గుత్తి రూరల్ ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** రాష్ట్రంలో దళితులపై జరిగిన జరుగుతున్న దాడు లను వ్యతిరేకిస్తూ గుత్తిలో వైసీపీ దళిత సంఘం నాయకులు ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ దళిత సంఘం నాయకులు ఎస్సీ సెల్ కన్వీనర్లు మలికార్జున, ఆంజనేయులు వరద రాజులు,కె.వి రమణ, భీమలింగా,నాగేంద్ర బాబు సునీల్ కుమార్ మాట్లాడుతూ దళితులపై అన్యాయంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను నివారించి కఠినంగా శిక్షించాలని అనంతరం డిమాండ్లతో కూడిన వినతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలోగుత్తి పట్టణ మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పిరా,మాజీ జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్,వైయస్సార్ పార్టీ జిల్లా నాయకులు సివి రంగారెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, గుత్తి మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం , ఫారూఖ్,వెల్డింగ్ అబ్దుల్ రౌఫ్,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ ప్రభంజనం





**కూడేరు ఏప్రిల్ 23 (మనం న్యూస్):** కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పాఠశాల ఫలితాలు బుధవారంన విడుదలయ్యాయి. పరీక్షా ఫలితాల్లో కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.జయసూర్యరెడ్డి 600 మార్కులు కు గాను 556 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానం లో నిలిచారు. కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాయత్రి నే విద్యార్థిని 528 మార్కులు సాధించగా అదే కూడేరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ జాహ్నవి 520 మార్కులు సాధించారు. కరుట్లపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఎన్. నిఖిత అనే విద్యార్థిని 510 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు ఎం. వెన్నెల 482 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా ఎ . నవ్య శ్రీ 462 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మరుట్ల–2 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి. మణికంఠ 476 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూలుకు సంబంధించిన విద్యార్థిని టీ సౌజన్య 398 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జె . అంకిత అనే విద్యార్థిని 472 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా అదే స్కూల్ నందు ఏ.మల్లికార్జున అనే విద్యార్థి 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాయి ప్రీతిక 441 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు ఆర్ జ్యోతి అనే విద్యార్థిని 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దీపిక అనే విద్యార్థిని 370 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు పల్లవి అనే విద్యార్థిని 328 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ 10 వతరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని మేము పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి మేము చదువుతున్న మా పాఠశాలలు విద్యార్థి,విద్యార్థినిలు వెనుక టీచర్ల యొక్క కృషి ఎంతోఉందని అలాగేమాకు క్రమశిక్షణతో పాటు విద్యా బుద్ధులు నేర్పించడం వల్లనే ఈరోజు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యామని విద్యార్థి, విద్యార్థినిలు టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏది ఏమైనా కూడేరు మండల వ్యాప్తంగా పదవ తరగతి ఉత్తీర్ణత శాతం నిరాశగా ఉన్నట్లు కనిపిస్తున్నది, ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను సరిగా చదువుకోనందువలనే ఉత్తీర్ణత శాతం తగ్గినట్లు సమాచారం...

## కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత



**రాయదుర్గం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అనంతపురం వారి ఆదేశాల మేరకు బుధవారం అక్రమ మద్యం పై దాడులు నిర్వహించగా. దాడులలో నియోజకవర్గం పరిధిలోని గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న జైపాల్ అనే వ్యక్తిని అదుపులోకి అతని వద్దనుండి 22 అక్రమ మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రాయదుర్గం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాయదుర్గం ఎక్సైజ్ పరిధిలో ఎవరైనా కర్ణాటక అక్రమమద్యాన్ని విక్రయించిన, రవాణా చేసిన అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యంను తరలిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సహకరించి వారి సమాచారం అందించాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ దాడులలో ఎస్సై లు పవన్, దామోదర్, సిబ్బంది హరి, సోము, లాలు, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో పది శాతం తగ్గిన టెన్త్ ఉత్తీర్ణత

**అనంతపురం ఏప్రిల్ 23 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10 శాతం ఉత్తీర్ణత తగ్గిందనే చెప్పాలి. జిల్లాలో 30,700 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 21,510 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో 70.07 శాతం ఉత్తీర్ణతను సాధించారు. రాష్ట్రంలో జిల్లాకు 24వ స్థానం దక్కింది. గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో 80.93శాతంఉత్తీర్ణతనుసాధించడంతోరాష్ట్రంలోజిల్లాకు24వ స్థానం దక్కింది. గత ఏడాదితో పోల్చగా ఈ ఏడాది దాదాపు 10శాతం ఉత్తీర్ణత తగ్గింది.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబం పై బురద జల్లే రాజకీయాలు మానివేయాలి: స్థానికుల డిమాండ్

**గార్లదిన్నె ఏప్రిల్ 23 మనం న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబం పై అనుచిత ఆరోపణలు చేసి బురద జల్లే రాజకీయాలు మానివేయాలని స్థానిక ప్రజలు స్పష్టం చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఓ ఆడియో క్లిప్. కనంపల్లి ప్రసాద్ అనే వ్యక్తి ,వ్యక్తిగతగొడవలను,మహిళలపైదాడులు, బెదిరింపులు, వారి పై అనుచితంగా వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఆ వ్యక్తి ఎవరి ప్రోద్బలంతో ఇలా మాట్లాడుతున్నాడన్నది స్పష్టంగా తెలిసి, ఇది కావాలని వ్యక్తిగత విమర్శలను కులాలు, రాజకీయ పార్టీలతో ముడిపెట్టి విద్వేషాన్ని రేపేలా చేసిన చర్యగాప్రజలుఅభిప్రాయపడుతున్నారు.ఇకపై ఇటువంటి అసత్య ప్రచారాలను ప్రోత్సహించకుండా,మహిళలపైఅనుచితంగావ్యవహరిస్తున్న వారిపై చట్టంరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పోలీసులను కోరుతున్నారు.

## నూతన బోర్లు వేస్తున్న పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**గుత్తి రూరల్ ఏప్రిల్ 23 (మనం న్యూస్):** గుత్తి మునిసిపాలిటీ యందు రానున్న వేసవి కాలపు పరిస్థితుల యందు భూమిలో నీరు ఇంకిపోయి వాటర్ సప్లై కి ఇబ్బంది కలిగే పరిస్థితులను అధిగమించి పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేయుటకు గాను కొత్త బోర్లు వేయిస్తున్న పనులను బుధవారం మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నీటి సమస్యలు వెల్లువెత్తుతున్న వార్డుల ప్రాంతాలలో కొత్త బోర్లు వేసి వాటి ద్వారా పైపు లైన్లకు లింక్ చేసి నీటి సరఫరా చేయుటకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కనేకల్ ఏప్రిల్ 23 మనం న్యూస్ :** 28 సంవత్సరాల తర్వాత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు బుధవారం ఆ పాఠశాల యందు ఆత్మీయసమ్మేళనసంబురంగాజరుపు కున్నారు. 1996-97 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు సంవత్సరంలో 10 వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు వారి తీపి గుర్తుగా వారు చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే నూతనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆనాడు వారికి విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సమ్మేళన కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యా యులను సాదరంగా ఆహ్వానం పలికి పూలమాల తో సాలువాలతో సత్కరించి శిరస్సు వంచి పాదాభివందనాలు చేసి వారి ఆశీర్వాదాన్ని పొం దారు. అనంతరం వారు విద్యార్థి దశలో తాము పాఠశాలలో వ్యవహరించిన తీరు, ఆనాడు ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ వారి విద్యార్థి దశలో తీరును గుర్తు చేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.భారీ ఎత్తున విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి రావడం పట్ల చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ పు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉన్మాద చర్య.... పుల్వమా కంటే పెద్ద దాడి

- దేశానికి చీకటి రోజు...ఉగ్రవాదం నశించాలి - పచ్చిక బయళ్ళలో...ఊచ కోతకు నిరసనగా
- ఉగ్ర బాధితలకు సంఘీభావం,మృతులకు - కణేకల్లులో ప్రజా ఘన కొవ్వొత్తుల నివాళి ర్యాలీ

**కణేకల్లు ఏప్రిల్ 23 మనంన్యూస్ :** కాశ్మీర్ పహల్గామ్ లో భయంకరంగా ఉగ్రదాడికి 28 మంది పర్యాటక టూరిస్ట్ లు మృతి ఘటన దేశానికి చీకటి రోజు.ఇది పుల్వామా ఘటన కంటే పెద్ద దాడి హేయం అని కణేకల్లు ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఉగ్రదాడి పర్యాటకుల పై అమానుష కాల్పులలో బాధితులకు సంఘీభావంగా, మృతులకు ఘన నివాళి అర్పిస్తూ ఉగ్రవాదం నశించాలి అనే గట్టి నినాదంతో బుధవారం స్థానిక పట్టణంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దిగువ వీధి నుండి ఆర్టీసీ బస్టాండ్ కూడలి దాక కొవ్వొత్తుల చేత బట్టి ఉగ్ర ఉన్మాద చర్యకు బ్యానర్ తో నిరసన చేపట్టారు.భూతల స్వర్గంగా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న కాశ్మీర్ ఘటన చీకటి నీడలను




పడేసేలా సాగిన ఉగ్ర చర్య ఉన్మాదులను కఠినంగా శిక్షించే చర్యలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకోవాలి డిమాండ్ చేశారు.భిన్నత్వంలో ఏకత్వం గల భారత దేశానికి ఔన్నత్యానికి ప్రమాద ముప్పు వాటిల్లితే యావత్తు భారతీయులంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పీకి పడేయాలని ప్రభుత్వానికి ముస్లిం ప్రజలు ఐక్యాంగా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు

# మండలంలో పదవ తరగతి పరీక్షలలో 60% ఉత్తీర్ణత

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మండల టాపర్ - 550 మార్కులు సాధించిన5 మంది విద్యార్థులకు విమాన యాత్ర: ఎంఈఓ**

**బెలుగుప్ప ఏప్రిల్ 23 మనం న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో బెలుగుప్ప మండలంలో 399 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 241 మంది ఉత్తీర్ణత సాధించాలని మండలములో 60% ఉత్తీర్ణత సాధించిరని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. మండలంలో మొదటి మూడు స్థానాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే సాధించారని, మండలంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బెలుగుప్ప) విద్యార్థిని వై. ఈశ్వరి 600



గాను 574 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అలాగే ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బెలుగుప్ప)టి .మధుశ్రీ 568 మార్కులు, తృతీయ స్థానం గంగవరం జిల్లా పరిషత్ పాఠశాల చెందిన పోజియా 563 అలాగే శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ విద్యార్థి వి.హర్షవర్ధన్ 563 మార్కులతో మండల తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. మండల ఎంఈఓ మల్లారెడ్డి 570 మార్కులు వచ్చిన వారికి బెంగళూరు నుంచి హైదరాబాద్ కు విమానయాత్రకు ఖర్చు భరిస్తానని ఇంతకుముందుప్రకటించారుకానీ 574 మార్కులు ఒకరికే సాధించారని అందువలన మండలంలో 550పైగా మార్కులు వచ్చిన 5 మంది విద్యార్థులను సొంత ఖర్చులతో విమాన యాత్రకు తీసుకువెళ్తానని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు

# హిందూపురంలో సత్తా చాటిన పదో తరగతి విద్యార్థులు

**హిందూపురం ఏప్రిల్ 23 (మనంన్యూస్) :** ఏపీలో పదోతరగతి ఫలితాలు బుధవారం విడుదల చేశారు.ఉత్తీర్ణత సాధించిన 4,98,585 మంది విద్యార్థులు81.14.శాతంతో విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారు.పరీక్షలకు హాజరైన 6,14,459 మంది విద్యార్థులు93.90 శాతం ఉత్తీర్ణతతో నిలిచారు. మొదటిస్థానంలో మన్యం జిల్లా కావడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 100 శాతం ఫలితాలు సాధించిన 1680 పాఠశాలలు వున్నాయి. స్థానిక నియోజక వర్గం పరిధిలో లేపాక్షి మండల శిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సి.రక్షిత అనే విద్యార్థిని 591/600 మార్కులు సాధించింది.500 మార్కులకు పైన సాధించిన విద్యా





ర్థులు 9 మంది వున్నారు.పాఠశాలలో మొత్తం పాస్ అయిన విద్యార్థులు 48/60మంది, మొత్తం మీద 80 శాతం మంది పాసయ్యారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఉత్తీర్ణతపై హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సి.రక్షిత 591మార్కులు,బి.దివాకర్ రెడ్డి 529మార్కులు,యం.ఎన్.గగనశ్రీ 525 మార్కులు సాధించారు. ఇక మునిసిపల్ పరిధిలో పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మునిసిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో 58 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో ప్రథమ స్థానం 550 మార్కులతో యన్.యశ్వంత్,ద్వితీయ స్థానం 549 మార్కులతో బి.బాలాజిఉత్తమ ఫలితాలు సాధించారు. పట్టణములో వ్యాపారం చేస్తూ తన కుమారుణ్ణి విజయవాడ శ్రీ చైతన్య స్కూల్ లో చదువించిన హిందూపురం ఆర్యవైశ్య సంఘం నాయకులు కెపి శ్రీకాంత్ కుమారుడు సాయి ఆశ్రిత్ క్యాంపస్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 592/600 మార్కులతో సత్తా చాటారు.

## కొడికొండ చెక్ పోస్ట్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్



**చిలమత్తూరు, ఏప్రిల్ 23, మనం న్యూస్:** చిలమత్తూరు మండలం కొడి కొండ లోని జాతీయ రహదారిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు. సీఐ జనార్ధన్, ఎస్సై మున్నీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కర్ణాటకా నుండి వచ్చే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. మద్యం సేవించారా? లేదా? అని వాహనదారులను పరీక్షించారు. వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు.డ్రైవింగ్‌లైసెన్స్,వాహనరికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉగ్ర దాడిని నిరసిస్తూ జనసేన జెండా అవనతం

**ధర్మవరం ఏప్రిల్ 23 మనంన్యూస్** : జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పార్టీ జెండాను అవనతం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగ్ర దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. అమాయకులపై దాడులు సహించరానిదని కనుక ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## 10వ తరగతిలో ఆరు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత

### 596 మార్కులతో టౌన్ ఫస్ట్ శ్రావణి

**ధర్మవరం ఏప్రిల్ 23 మనం న్యూస్** : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ధర్మవరం లో ఆరు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత లభించింది.వీటిలో మునిసిపల్ పాఠశాలలు సైతం ఉన్నాయి. ప్రియదర్శిని పాఠశాలలో విద్యార్థిని పి.శ్రావణి 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ వచ్చింది. అదేవిదంగా పిసిఎంఆర్, కాకతీయ పాఠశాలల్లో చదువుతున్న యు. విష్ణు 595 మార్కులు సాధించడం జరిగింది. బిఎస్ఆర్ మునిసిపల్ పాఠశాలలో గుర్రం మనోజ్ కుమార్ 594 మార్కులు సాధించాడు.

## పదో తరగతి ఫలితాల్లో స్థానిక జడ్పీహెచ్‌ఎస్ 54 శాతం ఉత్తీర్ణత

**అగళి,ఏప్రిల్ 23 మనం న్యూస్** : మండల కేంద్రమైన అగళి (2024-25) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు చదువుకున్న 39 విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఈ పరీక్షలలో 1.ఆర్‌దీపక్‌నాయక్-543మార్కులుసాధించిమొదటిస్థానం 2.యాసిన్ మాలిక్-527 మార్కులురెండవస్థానంలోనూ3.సుల్తాన్ ఖాన్-521 మార్కులతోమూడవస్థానంలోనిలవడంజరిగింది.ఉత్తీర్ణతసాధించిన విద్యా ర్థులకు మండలవిద్యాధికారి2జిచంద్రశేఖర్‌నాయుడు, ప్రధానోపాధ్యా యులు జి. వరదరాజులు,ఉపాధ్యాయబృందం,శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.





# అదే జీవితం కాదు...చదువులు సరదాగా సాగాలి



- పరీక్షల్లో ఫెయిలై రాణించిన వారెందరో..
- సమస్యలకు ఆత్మహత్యే పరిష్కారం కాదు
- మానసిక ఒత్తిడిని వీడితేనే విద్యార్థికి భవిష్యత్తు
- విద్యా సంస్థల్లో సైకాలజిస్టు సేవలు అవసరం

పోటీ..పోటీ.. చదువులో వెనుకబడిపోతున్నామనే వేదన.. విద్యార్థి నిండు జీవితాన్ని బలి తీసుకుం టోంది. ఆడుతూ.. పాడుతూ.. సరదాగా చదువుకోవాల్సిన యువతరం మానసిక దుర్భలత్వంతో ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నది. ర్యాంకు రాకపోయినా.. పరీక్షల్లో ఫెయిలైనా అదే జీవితం కాదని తెలియచెప్పే వారు లేకపోవడంతో మరణమే మార్గంగా ఎంచుకుంటున్నారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందరినీ ఆం దోళనకు గురి చేస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలపై మనం ప్రత్యేక కథనం..

**గార్లదిన్నె ఏప్రిల్ 23 మనంన్యూస్ :** దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందనే నానుడిని నిజం చేయాల్సిన విద్యార్థులు ర్యాంకుల పోటీలను తట్టుకోలేక బలన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆడుతూ పాడుతూ చదుకుంటూ సరదగా, ఉత్సాహంగా గడపాల్సిన సమయంలో మానసిక దుర్భలత్వంతో ఆత్మహత్యలు చేసుకుం టున్నారు. పరీక్ష ఫలితాల్లో ఆశించిన ర్యాంకు రాలేద ని, పరీక్షలు సరిగా రాయలేదని, పరీక్షతప్పామని, ఇలా పలు రకాల కారణాలతో సున్నిత మనుస్కులైన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమ పై ఎన్నో ఆశలు పెట్టుకుంటున్న తల్లిదండ్రులకు కన్నీళ్లు మిగులుస్తున్నారు. ర్యాంకులు రాకపోయినా పరీక్షల్లో ఫెయిలైనా అదే జీవితం కాదు. తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థానం చేరుకోవచ్చని ఎందరో నిరూపించారు. నేటి పోటీ చదువుల ప్రపంచంలో ర్యాంకులే పరమావధిగా భావి స్తున్న యువతరం ఆశించిన ర్యాంకులు రాకపోయే సరికి భంగపడి ఆత్మహత్యయత్నాలు చేయడం కలవ రపరుస్తోంది. జీవితంలో ఎదు రయ్యే సమస్యలను, స వాళ్లను పరిష్కరించాల్సిన చదువులు ఏకంగా ప్రాణా లను కబళించే మృత్యు క్రీడలుగా మారడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల పది, ఇంటర్ పరీక్ష ఫలితాల తర్వాత జిల్లాలో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరి కొందరు ఇవే ఆలోచనలతో బాధపడుతుంటే కుటుంబ సభ్యులు గుర్తించి వైద్యులను ఆశ్రయించి తగిన చికిత్సలుచేయిస్తున్నారు. విద్యార్థుల పై ఒత్తిడి తగ్గించి వారిని ఆత్మహత్యల వైపునకు వెళ్లకుండా నిరోధించాల్సిన బాధ్యత సమాజం పై ఉంది.

విద్యార్థులు ఆత్మహత్యకు కారణాలు..ఆత్మహత్యకు పాల్పడే విద్యార్థులు సాధారణంగా సున్నిత స్వభావం కలిగి ఉంటారు. మార్కులే జీవిత ఆశయంగా పరిగణించడం, చదువు తప్ప ఇతర విషయాలు పట్టించుకోకపోవడం కూడా అపజయాన్ని జీర్ణించుకోలేరు. తల్లిదండ్రులు తమ గురించి వాళ్ల ఆర్థిక స్తోమతకు మించి ఖర్చు చేశారన్న భావన కూడా అపరాధ భావన కలిగించి తద్వారా కోడా ఆత్మహత్యకుప్రేరేపిస్తుంది. ఇతరులతో తమ సమస్యలు, బాధలు పంచుకునే అవకాశం లేకపోవడంతో డిప్రెషన్కు గురౌతారు.

డిప్రెషన్ లక్షణాలు..పరీక్ష తప్పి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా.. తండ్రి మందిలించాడని యువకుడు సూసైడ్ చేసుకున్నా దానికి వారి మానసికస్థితే కారణం.మానసికంగాఆరోగ్యంగాఉన్న విద్యార్థి పదో తరగతి, ఇంటర్లో ఫెయిలైనా ఆత్మహత్యలకు పాల్పడడు. డిప్రెషన్(మానసిక వ్యాకులత) ఉన్న విద్యార్థిమాత్రం ఇలాంటి ఫెయిల్యూర్లను తటుకోలేక ఆత్మహత్యయ త్నాలప్రవర్తను గమనిస్తూ ఉండాలి. వారిలో డిప్రెషన్ లక్షణాలు ఉంటే గుర్తించి వెంటనే వైద్య నిపుణుల దగ్గరకు తీసుకువెళ్లి తగిన చికిత్సలు చేయించాలి. డిప్రెషన్ లక్షణాలు ఎలా ఉంటాయంటే.. వీరు తరచూ ( నిస్సహాయ, నిరాశా భావనలు వ్యక్తపరుస్తుంటారు.



తమ పరిస్థితి మెరుగయ్యే అవకాశం లేదని వాపోతుంటారు. రోజు వారి చేసే పనుల్లో ఆసక్తి చూపరు.సాధారణఅలవాట్లలో,సామాజిక కార్యక్రమాల్లోపాల్గొనేందుకుఆసక్తి చూపరు. సంతోషంగా, ఆహ్లాదంగాఉండలేరు.ఆకలిఉండదు. నిద్ర తక్కువగా ఉంటుంది. ఆలసటగా, బద్దకంగా ఉంటారు. తల్లిదండ్రుల పాత్ర..తాము చేయలేకపోయిన డాక్టర్, ఇంజనీరింగ్ కోర్సు తమ పిల్లలు చేయాలని ఒత్తిడి చేయడం మానుకోవాలి. పిల్లలకు ఏ విషయంలో ఆసక్తి, ఉత్సాహం ఉందో తెలుసుకొని ఆ దిశగా వారిని ప్రోత్సహించాలి. తాముపిల్లలకు ఎంత ఖర్చు అయినా కార్పొరేట్ విద్య అందజేస్తున్నామని మాట మాటకు గుర్తు చేయడం మానుకోవాలి. ఇది వారి పై మరింత ఒత్తిడి పెంచుతుంది. పిల్లలతో చదువు విషయంతో ". ఇతర విషయాలు మాట్లాడాలి. కేవలం ర్యాంకులు, సీట్లు గురించే మాట్లాడకూడదు. చక్కటి ర్యాంకులు కాకున్నా పిల్లల వెంట తాము ఉంటామని ధైర్యం చెప్పాలి. ఇతర పిల్లలతో పోల్చి పిల్లలను ఆత్మన్యూనత - భావానికి గురి చేయడం మానుకోవాలి.

**అజయ్ కుమార్ కాలమిస్ట్**



# వివాహ వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి అధ్యక్షులు



**రాయదుర్గం ఏప్రిల్ 23 మనం న్యూస్** : వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప. బుధవారం రాయదుర్గం పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బండి వారి పెండ్లి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండి కృష్ణమూర్తి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు లీలాశ్రీ, మురళి లను దీవించివివాహశుభాకాంక్షలుతెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతోసాగాలనిఎలాంటిమనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలనిఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్లు బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలనిఆయననూతన దంపతు లకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కోశాధికారి నాయ కుల బండి చంద్రశేఖర్, న్యాయసలహాదారులున్యాయవాదిరవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య పాల్గొన్నారు.

# పదవ తరగతి మండల టాపర్లుగా యశస్విని, చరణ్

**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 23 మనంన్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మేడాపురం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని యశస్వినికి 577 మార్కులు, కనుముక్కల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి చరణ్ కు 577 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. అలాగే రెండవ స్థానంలో న్యామద్దల జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి నరేంద్ర 571 మార్కులు, మూడవ స్థానంలో మేడాపురం జెడ్పిహెచ్‌ఎస్ విద్యార్థి ప్రశాంత్ 566 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపర్లుగా ఉన్నారు. మండల వ్యాప్తంగా పరీక్షలకు 430 మంది విద్యార్థులు హాజరుకాగా 211 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.219 మంది విద్యార్థులుఫెయిల్‌అయినట్లుమండల విద్యాధికారులు మున్వీర్ భాష, ప్రాసున్ కుమార్ లు తెలిపారు. చెన్నేకొత్తపల్లి జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు 66 మంది పరీక్షలకు హాజరు కాగా కేవలం 8 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించగలిగారు , ఆదర్శ పాఠశాల నందు 65 మందికి గాను 32 మంది ఉత్తీర్ణత సాధించారు, న్యామద్దలజడ్పీహెచ్‌ఎస్‌నందు44 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను17 మంది, కనుముక్కల జడ్పీహెచ్‌ఎస్ నందు 74 మందికి గాను 55 మంది, మేడాపురం జెడ్పిహెచ్‌ఎస్ లో93 మందికి గాను 50 మంది, వెంకటంపల్లి జెడ్పిహెచ్‌ఎస్ లో 24 మందికి గాను 10 మంది, వెల్దుర్తిజడ్.పి.హెచ్.ఎస్‌లో 14 మందికి 12 మంది, జడ్పీహెచ్‌ఎస్ నాగసముద్రంలో 11 మందికి ఒకరు, సికేపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు 39 మంది కి గాను 26 మంది ఉత్తీర్ణత సాధించారు.

## రోడ్డు ప్రమాదంలో అగ్నిమాపక ఉద్యోగి దుర్మరణం



**అనంతపురం ఏప్రిల్ 23 మనంన్యూస్ ప్రతినిధి:** కనగానపల్లి మండలం ముక్తాపురం జాతీయ రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అగ్నిమాపక ఉద్యోగి దుర్మరణం చెందారు. అనంతపురంకుచెందినసుధాకర్(45) పుట్టపర్తి లోనిఅగ్నిమాపకవిభాగంలోపని చేస్తున్నాడు. పుట్టపర్తి నుండి అనంతపురం వెళుతూ మార్గ మధ్యంలోని కనగాన పల్లి మండలం మామిళ్లపల్లి గ్రామంలో తన బంధువుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి తిరిగి అక్కడినుండి అనంతపురం వెళ్ళడానికి బస్సు కోసం ముక్తాపురం హైవే వద్ద రోడ్డు దాటుతుండగా బెంగళూరు వైపు నుండి అనంతపురం వైపు వెళ్లే ఒక లారీ సుధాకర్ ను ఢీ కొంది.ప్రమాదంలో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కనగానపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకున్నారు. సుధాకర్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. మృతుడు సుధాకర్ కు భార్య శిరీష, ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు.

## ధర్మవరంలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

### అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి..టూ టౌన్ సీఐ రెడ్డప్ప



**ధర్మవరం. ఏప్రిల్ 23 మనం న్యూస్ :** సత్యసాయి జిల్లా ఎస్.పి.వి. రత్న ఆదేశం మేరకు డిఎస్పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం ధర్మవరం పట్టణంలోని, ఇందిరమ్మ, కేతిరెడ్డి, రాజీవ్ కాలనీలలో ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు,రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం విక్రయించే ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. అంతేకాకఅనుమాన స్పద ఇళ్లల్లో కూడా తనిఖీలు చేశారు. రోడ్ భద్రత, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు,శక్తి యాప్ ల పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్ళి జీవితాలు నాశనం చేసుకోవద్దని పట్టణ సి.ఐ. రెడ్డప్ప సూచించారు.

## ఇతర రాష్ట్రాలు,ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు

### - అనుమానితులు, వారి బ్యాగులు, లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు - జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ

**గుంతకల్లు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ బోయ మనోహర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ గుంతకల్లు రైల్వేస్టేషన్లో బుధవారం తెల్లవారు జామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన స్నైఫర్ జాగిలం ద్వారా గుంతకల్లు జంక్షన్ గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు గుంతకల్లు మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్..మరియు గుంతకల్లు జంక్షన్ గుండా అమరావతి, వాస్కోడిగామా రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను స్నైఫర్ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.



## మా మండలంలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు మరిచిన అధికారులు

**నంబుల పూలకుంట ఏప్రిల్23 మనంన్యూస్ :** జిల్లా ఉన్నత అధికారు ల ఆదేశాల మేరకు ఈ వేసవిలో తప్పనిసరిగా ప్రజలు ఎక్కువ ఉన్న ప్రాంతంలో గాని ప్రభుత్వ కార్యాలయం వద్ద గాని చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిబంధనలో ఉన్నాయి. కానీ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు విషయంలో మా మండల అధికారులు మర్చిపోయా రు ప్రభుత్వ కార్యాలయం వద్దకు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్ర పరిధి నుంచి అనేకమంది ప్రజలు రైతులు వస్తూ ఉంటారు పనులు కాకపోతే ఈ వేసవిలో దాహం తీర్చుదానికి మంచినీరు దొరకడం కష్టమైంది అదే చలివేంద్ర కేంద్రాలు ఉంటే దాహం తీరుతుంది కానీ అధికారులు మాత్రం చల్లని కూల్ వాటర్ తాగుతారు కార్యాలయంలో మంచినీళ్లు దొరకపోయినా చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేస్తే మంచినీరు దాహమున తీరుతుంది కదా అంటూ మండల ప్రజలు. ఇప్పటికైనా మానవ హృదయంతో ఆలోచించి ప్రజలకి కార్యాలయం వద్ద చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 29 వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో యాదవేంద్ర



**అగళి,ఏప్రిల్ 23 మనంన్యూస్:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశపు భవనము నందు ఈ నెల 29 తేదీన (మంగళవారం) ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల అధ్యక్షులు,మండల ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు,ఎంపీటీసీలు, సర్పంచులు,తదితర ప్రజా ప్రతినిధులు,తప్పకహాజరుకావలసినదిగాకోరారు. అలాగేపంచాయతీ కార్యదర్శులు,ఇతర అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,ప్రగతి నివేదిక లతో తప్పక హాజరుకావాలని తెలిపారు. అట్లు హాజరుకాని అధికారుల వివరాలను తగుచర్యల నిమిత్తం జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలియజేశారు.

## వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ ఆనంద వర్ధన్



**నంబుల పూలకుంట ఏప్రిల్ 23 మనం న్యూస్ :** మండల కేంద్రం గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆనంద్ వర్ధన్ మనం విలేకరితో మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కావడం ఎండలు విపరీతంగా ఉన్నాయి అందువలన వడదెబ్బ సోకే ప్రమాదం ఉందన్నారు వీటి నివారణ కొరకు గ్రామంలో పనిచేసే వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ప్రజలు ఉదయం 10 గంటలకు వ్యవసాయ పనులు, ఇతర పనులు, ముగించుకొని ఇంటికి రావడం కొద్ది వరకు మంచి అన్నారు ఈ వేసవిలో ఎక్కువగా మంచినీళ్లు మజ్జిగ కొబ్బరినీళ్లు త్రాగాలని అలాగే ఎండ తీవ్రతకు గురైన వారు ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందువలన అన్నారు.

# టెన్త్ లోనూ 'ఎంజేపీ'దే హవా..



- 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు
- 29 స్కూళ్లలో 100 శాతం ఫలితాలు నమోదు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఎంజేపీదే పైచేయి
- రాష్ట్ర స్థాయి పర్సంటేజీ కంటే అధికం
- బీసీ విద్యార్థుల ఫలితాలపై రాష్ట్ర మంత్రి సవిత హర్షం
- ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని వెల్లడి

**అనంతపురం ఏప్రిల్ 23 మనం న్యూస్ ప్రతినిధి:** పదో తరగతి పరీక్షల్లో మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతను సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం విదితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు.

**29 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు :** ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా102 ఎంజేపీ స్కూళ్ల కు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదేసమయంలోఎంజేపీస్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం గమనార్హం.

**రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అధికం :** ఇంటర్ ఫలితాలు మాదిరిగానే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే...81.14 శాతంగా నమోదైంది. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లోనూ ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయం విదితమే. ఇంటర్ రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఎంజేపీ బీసీ విద్యార్థులదే పైచేయి..రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు95శాతంమేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95శాతంమేరఫలితాలు సాధించడం విశేషం.

**ఈ విజయం సీఎం చంద్రబాబుదే..** రాష్ట్ర మంత్రి సవిత : టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం ఫలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోం దని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా టెన్త్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె విద్యార్థులను అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. అధికారం లోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల బకాయిల చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు చేశామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లతో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లోనూ పట్టు సాధించేలా ఉపాధ్యాయులతో నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.